అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

వరంగల్-హనుమకొండ

ములుగు, భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్

సమగ్ర తెలుగు దినపత్రిక

10 పేజీలు | సోమవారం 23 అక్టోబర్ 2023 | www.navatelangana.com

మహిషాసుర మర్దినిగా భద్రకాళి దర్శనం

నవతెలంగాణ - మట్టెవాడ



భద్రకాళి ఆలయంలో ఎనిమిదవ భద్రకాళి మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు అమ్మవారిని మహిషమర్దినీగా అలంకరించి, విశేష అభిషేక అర్చనాదులు, జపహోమాలు అశ్వవాహన సేవలు జరిపారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ - మట్టెవాడ

సద్దుల బతుకమ్మ సందర్భంగా భద్రకాళి ఆలయ ఈవో శేషు భారతి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో దేవాదాయశాఖ నిర్వహణలో సద్దుల బతుకమ్మకు అన్ని ఏర్పాట్లు చేశారు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి చద్దుల బతుకమ్మ వద్ద తిరక్క పువ్వులతో పేర్చిన రంగురంగుల బతుకమ్మలను వరుస క్రమంలో పేర్చి ఆడపడుచులు బతుకమ్మ ఆడి పాడారు. కొత్త బట్టలు పట్టు వస్త్రాలు ధరించిన ఆడపడుచులు ఒక్క పువ్వు వేసి, చందమామ రెండు పూవ్వేసి చందమామ అంటూ లయబద్ధంగా చప్పట్లు కొట్టుతూ బతుకమ్మల చుట్టూ ఆడి పాడారు. బతుకమ్మ ఆడటానికి వచ్చిన మహిళ మణులకు ఆలయ సిబ్బంది అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చారు ఈ కార్యక్రమంలో ఈవో శేషు భారతి, ఆలయ సిబ్బంది మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శాయంపేట : మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో ఆదివారం ఎంగిలిపూల సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో ఆయా గ్రామాలలోని చెరువు ప్రదేశాలలో బతుకమ్మ ఆటలు ఆడారు. డిజె సౌండ్స్ నడుమ కోలాటాలు ఆడారు. వాయినాలు ఒకరికొకరి ఇచ్చిపుచ్చుకున్నారు. ఆయా గ్రామాల సర్పంచులు బతుకమ్మ ఆటలు ఆడుకునే ప్రదేశంలో హైమస్ లైట్లు ఏర్పాటు చేశారు. చెరువుల వద్దకు చిన్నపిల్లలు రాకుండా భద్రతా చర్యలు చేపట్టారు. సీఐ మల్లేష్, ఎస్సై దేవేందర్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రతా చర్యలు చేపట్టారు.

పర్వతగిరి : తెలంగాణ ఆడపడుచులు అత్యంత వైభవంగా జరుపుకునే బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి.చివరి రోజైన సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండలం లోని అన్ని గ్రామాల్లో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆడపడుచులు బతుకమ్మ లు చేతపట్టుకుని పాటలు పాడుకుంటూ, నత్యాలు చేస్తూ పలువురిని ఆకట్టుకున్నారు. బతుకమ్మ ఆడటానికి వచ్చిన మహిళ మణులకు అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటన చోటు చేసుకోకుండా భద్రతా చర్యలు చేపట్టారు.







కాంగ్రెస్ పార్టీ తోనే పేదలకు న్యాయం



నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ పార్టీ తోనే పేదలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అబ్రపురి వేంకటేశ్వర్లు అన్నారు. మండలం లోని ఇస్లావత్ తండాలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మండల ఎస్సీ సెల్ కన్వీనర్ నరకుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి మంకాల శ్రీనివాస్, మాసాని యాకూబ్, మాసాని భిక్షపతి, మాసాని సాంబయ్య, బుర్ర సూరయ్య, ఎరబోయిన సాంబరాజు, కత్తుల వెంకన్న, సావిత్రి, యూత్ అధ్యక్షులు భద్రు, యూత్ నాయకులు, గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ కోఆర్డినేటర్ గా అయూబ్ నియామకం



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాంగ్రెస్ పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ కోఆర్డినేటర్ గా పార్టీ సీనియర్ నాయకుడు మొహమ్మద్ అయూబ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా అయుబ్ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శనివారం 119 నియోజకవర్గాలకు కోఆర్డినేటర్లను నియామించగా తన సేవలను గుర్తించి తూర్పు కోఆర్డినేటర్ గా నియమించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కేసీఆర్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ వరంగల్ తూర్పులో కాంగ్రెస్ జెండా ఎగిరేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

వరంగల్ పశ్చిమలో కోదండరాం..?

● పక్కా స్కెచ్‌తో కాంగ్రెస్ వ్యూహరచన

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి :

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా కోదండరాం బరిలోకి దిగే అవకాశాలున్నట్లు తెలుస్తుంది. ఎఐసిసి నేతలతోపాటు టిపిసిసి నేతలు సైతం తెలంగాణ జన సమితి (టిజెఎస్) అధ్యక్షులు కోదండరాంతో చర్చలు జరిపిన విషయం విదితమే. ఈ క్రమంలో టిజెఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేయడానికి, హస్తం గుర్తుతో బరిలోకి దిగడానికి కోదండరాం సుముఖతతో వున్నట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో కోదండరాం ఎక్కడి నుండి పోటీ చేయాలనే విషయంలోనూ చర్చలు జరిగినట్లు తెలుస్తుంది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి బరిలోకి దిగితే విజయావకాశాలు అధికంగా వుంటాయని అటు టిజెఎస్, ఇటు కాంగ్రెస్ నేతలు భావిస్తున్నట్లు సమాచారం. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను హన్మకొండ డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డితోపాటు జంగా రాఘవరెడ్డి ఆశిస్తున్నారు. వీరిద్దరి మధ్య తీవ్ర విభేదాలున్నాయి. ఒకరికి టికెట్ ఇస్తే మరొకరు సహకరించరన్న ప్రచారం సైతం వుంది. ఈ క్రమంలో పశ్చిమలో కోదండరామ్‌ను రంగంలోకి దించితే విజయం తథ్యమని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో సమీకరణలు మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈసారి శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా చేయడానికి కాంగ్రెస్ పార్టీ వ్యూహ నిపుణుడు సునీల్ కనుగోలు పక్కా స్కెచ్‌తో వ్యూహరచన చేస్తున్నట్లు కనిపిస్తుంది. తాజాగా ఎఐసిసి, టిపిసిసి నేతలు తెలంగాణ జన సమితి (టిజెఎస్) అధ్యక్షులు కోదండరామ్‌తో చర్చలు జరిపారు. ఈ చర్చల్లో భాగంగా వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ఓడించడానికి తీసుకోవాల్సిన చర్యలు, అమలు చేయాల్సిన ఎత్తుగడలపై చర్చించినట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీలో టిజెఎస్‌ను విలీనం చేయడం లేదా టిజెఎస్ అభ్యర్థులు హస్తం గుర్తుపై పోటీ చేయడం ప్రత్యామ్నాయాలుగా నేతలు చర్చించారు. ఇందుకు కోదండరామ్ సుముఖత వ్యక్తం చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. బిఆర్ఎస్‌ను ఓడించడానికి తమతో కలిసి వస్తున్న కోదండరామ్ సేవలను వినియోగిం చుకోవడానికి కాంగ్రెస్ నేతలు సైతం ప్రత్యామ్నాయ మార్గాలను సూచించినట్లు తెలుస్తుంది.



● 'పశ్చిమ' నుండి పోటీ..?

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి కోదండరామ్ పోటీ చేస్తే బాగుంటుందన్న అభిప్రాయం రెండు పార్టీల్లో వ్యక్తమైనట్లు సమాచారం. పోటీకి విముఖతతో వున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీకి సంఖ్యాబలం పెంచుకోవడానికి కీలక స్థానంలో గెలవడానికి కోదండరామ్‌ను రంగంలోకి దించాలని భావిస్తున్నారు. అదే జరిగితే వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కోదండరామ్ రంగంలోకి దిగే అవకాశాలు లేకపోలేదని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. గతంలో వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి కోదండరామ్ పోటీ చేసి ఓడిపోయారు. ఈ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని ఎంచుకోవడానికి కారణాలు లేకపోలేదు. కోదండరామ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తెలంగాణ పొలిటికల్ జెఎసి ఛైర్మన్‌గా వ్యవహరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర వహించిన కోదండరామ్‌కు వరంగల్ జిల్లా కేంద్రమైన హన్మకొండలో విద్యావేత్తలు, విద్యార్థులు, ఉద్యమకారులు మద్దతు పలికి పలు కార్యక్రమాలను విజయవంతం చేశారు. విద్యాకేంద్రంగా వున్న హన్మకొండతో కోదండరామ్‌కు బలమైన సంబంధాలున్నాయి. ఈ సంబంధాలు వచ్చే ఎన్నికల్లో లాభిస్తుందని భావిస్తున్నారు. కాకతీయ యూనివర్సిటీ, నిట్ వంటి సంస్థలున్న ఈ నియోజకవర్గంలో అటు అధ్యాపకవర్గాలు, ఉపాధ్యాయవర్గాలు, ఇటు విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలతో కోదండరామ్‌కు సన్నిహిత సంబంధాలున్నాయి.

● సమస్యకు పరిష్కారంగా..

'పశ్చిమ' నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్‌ను ఆశిస్తున్న హన్మకొండ డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, డిసిసిబి మాజీ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డిల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. 'నాయిని'కి పార్టీ టికెట్ ఇస్తే 'జంగా' సహకరించరని, 'జంగా'కు పార్టీ టికెట్ ఇస్తే 'నాయిని' సహకరించరని కాంగ్రెస్ వర్గాల్లో బలమైన ప్రచారముంది. 'జంగా'కు కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోతే బిఎస్పీలో చేరి ఆ పార్టీ నుండి రంగంలోకి దిగుతారని సైతం ప్రచారం జరుగుతుంది. ఇదిలావుంటే ఈ ఇద్దరు నేతల మధ్య తీవ్ర విభేధాలున్నాయి. వీరిద్దరి మధ్య సయోధ్య కుదుర్చడం కంటే మధ్యేమార్గంగా కొత్త అభ్యర్థిని రంగంలోకి దించితే బాగుంటుందన్న భావన కూడా లేకపోలేదు. దీంతో కాంగ్రెస్ అధిష్టానం టిజెఎస్ నేతను రంగంలోకి దించితే అన్ని రకాలుగా ఈ సమస్యను అధిగమించడమే కాకుండా సునాయసంగా విజయం సాధించవచ్చని భావిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

పెద్దిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి: ఎంపీపీ



నవతెలంగాణ-ఖానాపురం

మండల అభివద్ధికి కృషిచేసిన పెద్ది సుదర్శన్ రెడ్డిని రెండవసారి మండల ప్రజలు అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు అన్నారు. ఈసందర్భంగా వారు ధర్మారావుపేట, బాలుతండా గ్రామాలలో జరిగే బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి మండల అభివృద్ధికి కషి చేసిన అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్ రెడ్డిని రాబోయే ఎన్నికలలో మండల ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మండలంలో జరిగిన అభివృద్ధి పనులను గ్రామ ప్రజలకు వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఒడిసిఎంస్ చైర్మన్ రామస్వామినాయక్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి, వెంకటరామనరసయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జి యస్‌కే మస్తాన్, తిరుపతి రెడ్డి, మంగ్యానాయక్, వెన్ను పూర్ణచందర్, కరుణాకర్, ఉపసర్పంచ్ రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు. వీరన్న, లాలునాయక్, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వరంగల్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో.. పోలీస్ ఫ్లాగ్ మార్చ్



నవతెలంగాణ-మట్టెవాడ

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం వరంగల్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సెంట్రల్ జోన్ డీసీపీ భారీ ఆధ్వర్యంలో ఘనంగా ఫ్లాగ్ మార్చ్ ని నిర్వహించారు. వరంగల్ పోలీస్ డివిజన్ పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి ప్రారంభించిన ఫ్లాగ్ మార్చ్ జెమిని థియేటర్ సెంటర్, పాపయ్యపేట చమన్, పోస్ట్ ఆఫీస్ సెంటర్, మండి బజార్ పోచమ్మ మైదాన్ మీదుగా తిరిగి ఎంజీఎం సెంటర్ వరకు పోలీసులు జాతీయ పతాకంతో ఫ్లాగ్ మార్చ్ ను ఘనంగా నిర్వహించారు. పోలీస్‌లు, ఆర్మీ రిజర్వుడ్ జవాన్లు ఆయుధాలు చేతబూని క్రమ పద్ధతిగా కవాతు చేసుకుంటూ ఫ్లాగ్ మార్చు నిర్వహిస్తుంటే ప్రజలు ఆనందం వ్యక్తపరిచారు ఈకార్యక్రమంలో వరంగల్ ఏసీబీ బోనాల కిషన్, మట్టెవాడ సిఐ ఎన్ వెంకటేశ్వర్లు, మట్టేవాడ సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసులు, రిజర్వుడు ఆర్మీ ఫోర్స్ పాల్గొన్నారు.

మహాదుర్గ గౌరీ అలంకరణలో శ్రీభ్రమరాంబికా దేవీ



నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు గల శ్రీభ్రమరాంబికా అమ్మ వారి దేవాలయం నందు ఎనమిదవ రోజు ఆదివారం మహాదుర్గ గౌరి అలంకారములో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. త్రిపురోపనిషత్ పారాయణము, దేవ్యుపనిషత్ పారాయణము, ఆవరణపూజ సువాసిని పూజ, నిత్యాహ్నికము, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్ ముఖ్య అర్చకులు, పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ వేద పండితులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్ జ్యోషీ, అర్చకులు నందనం మధు, భాను ప్రసాద్ శర్మ, మడికొండ దేవేందర్ సిబ్బంది పాల్గొన్నారని దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.


ఆధ్యాత్మిక జీవితంతోనే మనసుకు ప్రశాంతత



నవతెలంగాణ-చెన్నారావుపేట

ఆధ్యాత్మిక జీవితముతో మనసుకు ప్రశాంతత లభిస్తుందని పాస్ట్రేట్ చైర్మన్లు రెవ పి బాబురావు, రెవ. సహోదరులు అన్నారు. మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో ఆదివారం కోతకాల, కతజ్ఞతార్పనల పండుగ వేడుకలు జరుపుకున్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ దేవుడు చేసిన మేలుతో కతజ్ఞత కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డికెన్ లు దీపక్, ఇమ్మానియేలు, వరంగల్ గ్రూప్ సెక్రటరీ ఆకుల అశోక్, పాస్ట్రేట్ సెక్రెటరీ గోపు శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ బిక్షపతి, మిషన్ అండ్ ఇవాంజలిజం సెక్రటరీ రవీందర్, యూత్ సెక్రటరీ గట్ల హనోక్, ట్రెజరర్ శంకేసి రంజిత్, అమ్మగారు స్వప్న, స్త్రీల మైత్రి సెక్రెటరీ గాండ్ల మంజుల, ట్రెజరర్ ఆకుల సుభాషిని, అల్వాల స్వప్న సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లో చేరిక హాస్యాస్పదం



నవతెలంగాణ-చెన్నారావుపేట

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లో చేరిక హాస్యస్పదమని కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గూడ మహేందర్ అన్నారు ఆదివారం మండల పరిధిలోని ఖాదర్ పేట గ్రామంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లా డుతూ, కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లో ఒక్క కార్యకర్త కూడా చేరలేదని బిఆర్ఎస్ లో చేరిన వారు పాత కార్యకర్తలేనని ఆయన ఆరోపించారు.ఓటమి భయంతోనే ఓటు హక్కు లేని విద్యార్థులను బీఆర్ఎస్ కండువాలు కప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన అభివద్ధి శూన్యమన్నారు. ఖాదర్ పేటలో గ్రామంలో కాంగ్రెస్ కంచుకోటగా ఉందని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డికి అధిక మెజార్టీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు పెండ్లరాజేందర్, సుదర్శన్, మధు, వేణు, దేవేందర్, రాజకుమార్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మహిషాసుర మర్దినిగా శ్రీభద్రకాళి అమ్మవారు



నవతెలంగాణ-మట్టెవాడ

చరిత్ర ప్రసిద్ధిగాంచిన ఓరుగల్లు భద్రకాళి ఆలయంలో దేవి శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి ఎనిమిదవ రోజు ఓరుగల్లు భద్రకాళి మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం 4-00 గం లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని మహిషమర్దినీగా అలంకరించారు. నేటి రోజున భద్రకాళి అమ్మవారు జన్మించిన పవిత్ర రోజు కావున భద్రకాళీ జన్మోత్సవం. కష్టాష్టమి వలనే అమ్మవారికి రాత్రి వరకు విశేష అభిషేక అర్చనాదులు, జప హెూమాలు జరిపారు.అశ్వవాహన సేవలు జరిపారు. భద్రపీఠంపై ఊరేగుతున్న అమ్మవారిని దర్శించిన భక్తులకు భద్రములు, శ్రేయస్సు, సంపద, ముక్తిఇ ప్రసాదిస్తుంది. అశ్వవాహనం మీద ఊరేగుతున్న అమ్మవారి దర్శనం లక్ష్మీప్రాప్తిని, పరాక్రమమును కలిగిస్తుందని ఆలయ ప్రధానార్చకులు, ఆగమసమ్రాట్ బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు తెలిపారు.



● ఆలయ ప్రాంగణంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

సద్దుల బతుకమ్మ సందర్భంగా భద్రకాళి ఆలయ ఈవో శేషు భారతి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో దేవాదాయశాఖ నిర్వహణలో సద్దుల బతుకమ్మకు అన్ని ఏర్పాట్లు చేశారు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి చద్దుల బతుకమ్మ వద్ద తిరక్క పువ్వులతో పేర్చిన రంగురంగుల బతుకమ్మలను వరుస క్రమంలో పేర్చి ఆడపడుచులు బతుకమ్మ ఆడి పాడారు. కొత్త బట్టలు పట్టు వస్త్రాలు ధరించిన ఆడపడుచులు ఒక్క పువ్వు వేసి, చందమామ రెండు పూవేసి చందమామ అంటూ లయబద్ధంగా చప్పట్లు కొట్టుతూ బతుకమ్మల చుట్టూ ఆడి పాడారు. బతుకమ్మ ఆడటానికి వచ్చిన మహిళ మణులకు ఆలయ సిబ్బంది అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చారు ఈ కార్యక్రమంలో ఈవో శేషు భారతి, ఆలయ సిబ్బంది మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

● పోయిరా బతుకమ్మ.. పోయి రావమ్మా

వరంగల్: వరంగల్ తూర్పులో బతుకమ్మ సం బరాలు అంబరాన్ని అంటాయి. మహిళలు తీరు ఒక్క పువ్వును తెచ్చి బతుకమ్మను పేర్చి చల్లంగా చూడాలని మహిళలు చెరువు దగ్గరికి వెళ్లి బతు కమ్మ పాటలు పాడి వాయినాలు ఇస్తూ, సత్తు ముద్దలు పంచి బతుకమ్మను గంగమ్మ ఒడిలో చేర్చి పోయిరా బతుకమ్మ. పోయిరావమ్మా అంటూ బతుకమ్మలను గంగమ్మ ఒడిలో కి చేర్చుతారు. ఈ బతుకమ్మ సంబరాల్లో బల్దియ మేయర్ గుండు సుధారాణి బతుకమ్మను రంగురంగుల పూలతో ప్రత్యేకంగా బతుకమ్మ ను పేర్చి బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

● ఊరూరా సద్దుల బతుకమ్మ వేడుకలు..

నర్సంపేట:

బతుకమ్మ వేడుకలు ఊరూరా ఘనంగా సాగాయి..తెలంగాణ సాంప్రదాయ సాంస్కృతిక సంబురాలు మిన్నంటాయి..రంగు రంగుల ఇంగిలి పూలను పేర్చి తయారు చేసిన బతుకమ్మ ఆటా పాటాలతో సాగిన మహిళల సంబురాలు చూపరులను ఆకట్టుకున్నాయి..పట్టణంలోని అంగడీ మైదానంలో మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో వేడుకలకు ఏర్పాటు ప్రత్యేకను సంతరించుకుంది.వేలాదిగా తరలొచ్చిన మహిళలు బతుకమ్మలతో మైదానం నిండుకున్నారు. తెలంగాణ జానపద బతుకమ్మ పాటలతో నృత్య ప్రదర్శనలు కనుల విందు చేశాయి.పలువురు మహిళలు ఇంటిల్లిపాదిగా అతి పెద్ద బతుకమ్మలను అలంకరించుకొని తీసుకొచ్చిన మైదానంలో ప్రదర్శనలు ప్రత్యేకతను సంతరించుకొంది. అనంతరం మాధన్నపేట పెద్ద కాల్వలో మున్సిపల్ సిబ్బంది సహకారంతో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి కిషన్ నేతృత్వంలో పాలకవర్గ కౌన్సిలర్‌ల బృందం, కమిషనర్ నాయిని వెంకటస్వామి ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలీసులు బందోబస్తు చేపట్టారు. అంగడి రోడ్డులో ట్రాఫిక్ ఆంక్షలను విధించారు. ఏసీపీ తిరమల్, సీఐ రవి కుమార్ బందోబస్తు చర్యలను పర్యవేక్షించారు.

పర్వతగిరి:

తెలంగాణ ఆడపడుచులు అత్యంత వైభవంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. చివరి రోజైన సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండలం లోని అన్ని గ్రామాల్లో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆడపడుచులు బతుకమ్మ లు చేతపట్టుకుని పాటలు పాడుకుంటూ, నత్యాలు చేస్తూ పలువురిని ఆకట్టుకున్నారు.

నవతెలంగాణ - నెక్కొండ

నెక్కొండ మండలంలో ఆయా గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా సాగాయి. రంగురంగుల పూలతో సుందరంగా అలంకరించిన బతుకమ్మలను ఊర చెరువుల వద్దకు తీసుకెళ్లి బతుకమ్మ ఆట పాటలు మహిళలు కోలాట నుత్యాలతో ఘనంగా బతుకమ్మలను వేడుకలను నిర్వహించుకున్నారు. నెక్కొండలో సాగిన బతుకమ్మ వేడుకల్లో గ్రామ సర్పంచ్ సొంటి రెడ్డి యమునా రంజిత్ రెడ్డి పాల్గొని మహిళలకు వాయినాలు ఇచ్చి పుచ్చుకొని మహిళలతో కలిసి









బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నెక్కొండలోని ప్రధాన వీధుల గుండా బతుకమ్మలు మహిళలకు తీసుకెళ్లేలా విద్యుత్తు లైట్లు విద్యుత్ దీపాలలో అలంకరించారు.గ్రామపంచాయతీ కార్యదర్శి సదానంద%శీ% బతుకమ్మల వద్ద ఎలాంటి ఇబ్బంది కలుగకుండా విద్యుత్ లైట్లను, గ్రామ సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన బతుకమ్మ వేడుకల కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్లు, ఎంపీటీసీలు, మహిళా సంఘాల సభ్యులు, వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కేంద్ర బలగాలు ఆయా గ్రామాల్లో ఎస్సై షేక్ జానీ పాషా ఆధ్వర్యంలో బందోబస్త్ నిర్వహించారు.

నెక్కొండలో సినీ టీవీ నటుల పూజలు



నవతెలంగాణ-నెక్కొండ

దుర్గాష్టమి సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని నెక్కొండలో నీ స్వయంభూ గణపతి ఆలయాన్ని సినీ నటి యాంకర్ శ్యామల కార్తీకదీపం నటుడు దుర్గ నరసింహారెడ్డి దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. చల్లా గోదాముల యజమానులు చల్లా శ్రీనివాసరెడ్డి చల్ల లింగారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో పూజలు నిర్వహించారు. స్వయంభు గణపతికి మొక్కులు చెల్లించి తీర్థ ప్రసాదం స్వీకరించారు. వేద పండితులు శ్రావన్ శాస్త్రితో పాటు చల్లా శ్రీనివాస రెడ్డి కుటుంబ సభ్యులు స్వయంభూ గణపతి ప్రత్యేకతను దంపతులకు వివరించారు.ఆలయ పరిసరాల్లో పల్లె వాతావరణాన్ని ఆస్వాదిస్తూ ప్రకతి రమణీయతను వీక్షించారు. గోదాముల్లో పనిచేసే సిబ్బందిని ఆప్యాయంగా పలకరించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బూరుగుపల్లి శ్రావన్ శాస్త్రి సహజల్ యోధన్ శాస్త్రి, వరప్రసాద్ శర్మ తో పాటు ఎఫ్సిఐ గోడౌన్ యజమానులు చల్ల లింగారెడ్డి తనయుడు సురేష్ రెడ్డి వర్షిని, చల్లా శ్రీనివాస్ రెడ్డి తనయుడు సుభాష్ రెడ్డి మనోజ్ఞ, అల్లుడు రాజేందర్ రెడ్డి, సిబ్బంది సుధా మోహన్ రెడ్డి గడ్డం వెంకన్న ఆగే సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

కోడ్ ఉల్లంఘించిన సర్పంచ్



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని కల్లెడ లోని ఊర చెరువు కట్ట దగ్గర సద్దుల బతుకమ్మ పండుగ ఒకరోజు ముందు ఎన్నికల కోడ్‌లో శిలాఫలక నిర్మాణం జరిగింది. సద్దుల బతుకమ్మ రోజు ప్రారంభం చేశారు. ఇలా గ్రామ సర్పంచ్ చేయడంతో ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లు గ్రామం లో ప్రజల నుండి విమర్శలు వచ్చాయి.

కుల మతాలకు ప్రతీక బతుకమ్మ



చెన్నారావుపేట:

పకృతిని ఆరాధిస్తూ రకరకాల పూలను పూజిస్తూ మన సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను హిం దువులు, క్రైస్తవులు, ముస్లింలు కుల మతాలకు అతీతంగా చిన్న, పెద్ద తార తమ్య బేధాలు లేకుండా అంగరంగ వైభవంగా సదుదల బతుకమ్మ పండుగను ఆదివారం మండల కేంద్రంలోని పాత ముగ్ధంపురం గ్రామంలో బతుకమ్మ వేడులను ఘనంగా నిర్వహించారు. రకం కాల పూలతో అలంకరించి ఆటపాటలతో, డిజె సౌండ్ లతో ఎంతో అబ్బురపరిచే విధంగా కలిసి మెలిసి బతుకమ్మ ఆట మైదానంలో కుల మతాలను పక్కన పెట్టి ఆడపడుచులు పాల్గొని ప్రతి పల్లెలోని ప్రజల ందరూ ఆయురారోగ్యాలతో, పిల్లాపాపలతో, సుఖ సంతో షాలుగా జీవించాలని, సమృద్ధిగా వర్షాలు పడి పసిడి పంటలు బాగా పండాలని సిరి సంపదలు కలగాలని పాటల రూపంలో ఆడుతూ, పాడుతూ అంగరంగ వైభవంగా ఆడప డుచులు గ్రామ స్తులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలి యజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
హనుమకొండ
సోమవారం | అక్టోబర్ 23, 2023 | www.navatelangana.com

నాగారం బతుకమ్మ వేడుకల్లో ఏకశిల విద్యా సంస్థల చైర్మన్



నవతెలంగాణ-హసన్ పర్తి/హనుమకొండ

మండలంలోని నాగారం బతుకమ్మ వేడుకల్లో ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సంస్కృతికి ప్రతీక బతుకమ్మ అన్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, అయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సువిజారెడ్డి, మాజీ సర్పంచ్ చింతల పాండురంగం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పట్టణంలో పోలీస్ కవాతు



నవతెలంగాణ-పరకాల

నవంబర్ 30న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం ముందస్తుగా ఆదివారం పట్టణంలో ఏసిపి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి కిషోర్ కుమార్ మాట్లాడుతూ రాబోవు అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా పట్టణంతోపాటు మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు పటిష్టం చేసేందుకు, ఎన్నికల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించేందుకు ముందస్తుగా పోలీస్ కవాతు నిర్వహించడం జరిగిందన్నారు .ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటరత్నం ,ఎస్సై లో శివకృష్ణ, రమేష్ నాయక్, పోలీస్ సిబ్బంది ,ఆర్మీ జవాన్లు ,తదితరులు పాల్గొన్నారు.



అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ- ఆత్మకూర్

మహిళలు,పిల్లా పాపలు, వద్దులతో పాటు భారీ బతుకమ్మలు ఎత్తుకొని సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఆటపాటలతో అలరించారు. ఆదివారం ఆత్మకూరు మండలం లోని ఆత్మకూరులో సర్పంచ్ పర్వతగిరి రాజు అంచనాలకు మించి మహిళలు భారీగా తరలి వస్తున్నారని ఇప్పలకుంట చెరువు వద్ద భారీ లైటింగ్ సిస్టమ్ డీజే సౌండ్స్ ఏర్పాటు చేశారు. పెద్ద చెరువు వద్ద రెండు ఎకరాలలో మూడు డీజీలను ఏర్పాటు చేసి విద్యుత్ కాంతులతో బతుకమ్మలను పట్టుకొని మహిళలు ఆటపాటలతో సంబరాలు అంబరాన్ని అంటాయి. బతుకమ్మ ఆటపాటలతో మహిళలు మైమర్పించే నత్యాలు చేస్తూ తన్మయం చెందారు. కటక్షపూర్ లో ఎంపీపీ మార్క సుమలత మహిళలతో కలిసి ఆడి పాడారు. కొత్తగట్టులో సర్పంచ్ బోళ్ల నరేష్ బతుకమ్మలకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. వారితో పాటు కుటుంబ సభ్యులు కూడా రావడముతో ప్రాంగణాలు కిటకిటలాడాయి. ఎంతో భక్తిశ్రద్ధలతో రకరకాల పువ్వులు పేర్చి బతుకమ్మలను ఎత్తుకొని వచ్చిన మహిళల ముఖంలో ఆనందముతో మైమరిచిపోతున్నారు. సర్పంచ్ పర్వతగిరి రాజు సొంత డబ్బులతో ఆడపడుచు లు ఆడుకునే సద్దుల బతుకమ్మ నిమజ్జన కార్యక్రమానికి రెండు చోట్ల భారీ ఏర్పాట్లను చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ రవిరాజు పర్యవేక్షణలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎన్నికల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం కీలకం: ఏసీపీ



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎన్నికల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజు అన్నారు. మండలంలోని ముచ్చర్ల, నాగారం, సూదన్‌పల్లి గ్రామాలలో ఎన్నికల కోడ్‌లో భాగంగా ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి పర్యవేక్షణలో కేంద్ర బలగాల మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. ఆయా గ్రామాలలో మార్చ్ ఫాస్ట్ చేస్తూ ప్రజలలో చైతన్యం కలిగించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్న హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధిలో నవంబర్ 30వ తేదీన నిర్వహించ తలపెట్టిన ఎన్నికల నిర్వహణకు ప్రజలు తమ సంపూర్ణ మద్దతు తెలుపాలన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్న వ్యక్తులు, పార్టీలు, అరాచక శక్తుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం అందించి సహకరించాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో పోలీసు స్టేషన్ పరిధి గ్రామాలలో సభలు, సమావేశాలు, ఉత్సవాలు నిర్వహించే ముందు పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీసు, రెవెన్యూ ఎన్నికల అధికారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రజలు పూర్తి సహాయసహకారాలు అందించాలన్నారు. సంఘ విద్రోహశక్తులు, అరాచక శక్తులు, రౌడీ షీటర్లు, అల్లరిమూఖల సమాచారాన్ని ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారాన్ని అందించి ఎన్నికల నిర్వహణకు సహకరించాలన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు రాజకీయ పార్టీల నాయకులు చేస్తున్న జిమ్మిక్కులను అరికట్టేందుకు ఎన్నికల అధికారులతో పాటు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఆయా గ్రామాలలో వివిద పార్టీల నాయకులు మద్యం, డబ్బు, ఇతర బహుమతుల పంపకాలు చేపట్టినట్లు తమ దృష్టికి వస్తే తప్పకుండా పోలీసులకు సమాచారం చేరవేసి సహకరించాలన్నారు. ఎన్నికల సమాయంలో ఆయా గ్రామాలలో ఓటరుగా నమోదైన వ్యక్తులు తప్ప ఎన్నికల నియామవళికి విరుద్ధంగా ఓటర్లు కాని వారు, కొత్త వ్యక్తులు తమ గ్రామాలలో సంచరిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే తప్పకుండా ఎన్నికల అధికారులకు సమాచారం అందించి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలన్నారు. ఈ ర్యాలీలో ఎస్సైలు సురేష్, రాజు, అశోక్, వలీ, ఎస్సైలు జనార్దన్, నందకిషోర్, పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ మొదటి లిస్టు విడుదల..

● వరంగల్ పశ్చిమ అభ్యర్థిగా రావు పద్మ

నవతెలంగాణ - హన్మకొండ

ఎట్టకేలకు బిజెపి ఉత్కంఠకు తెరదింపి మొదటి లిస్టు విడుదల చేసింది. సుదీర్ఘ కసరత్తు తర్వాత ఆదివారం బతుకమ్మ పండుగ సందర్భంగా బిజెపి అధిష్టానం 52 మందితో తమ మొదటి లిస్టు ప్రకటించింది. వరంగల్ పశ్చిమ అభ్యర్థిగా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలుగా కొనసాగుతున్న రావు పద్మ కి టికెట్ కేటాయించింది. రావు పద్మ భర్త అమరేందర్ రెడ్డి బిజెపి అనుబంధ విభాగం ఏబీవీపీ నుంచి అంచలంచలుగా ఎదిగారు ఆ తర్వాత ఇప్పటి బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ఆహ్వానంతో తెలంగాణ ఉద్యమ సమయంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు ఆ తర్వాత ఇప్పటి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపుమేరకు మళ్ళీ బిజెపిలోకి వచ్చారు అప్పుడే రావు పద్మ బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2014లో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి పోటీ చేశారు జిల్లాల పునర్విభజన అనంతరం హన్మకొండ జిల్లా అధ్యక్షురాలిగా రావు పద్మ కొనసాగుతున్నారు.

● ఏనుగుల రాకేష్ రెడ్డికి షాక్...

గత కొంతకాలంగా పార్టీ కార్యకర్తల్లో చురుగ్గా పాల్గొంటూ యువతలో బిజెపి పట్ల క్రేజ్ తీసుకొస్తున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి తనకే టికెట్ వస్తుందని నమ్మకంతో ఉన్నాడు. కానీ ఆదివారం ప్రకటించిన జాబితాలో తన పేరు లేకపోవడంతో రాకేష్ రెడ్డి అభిమానులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

● వరంగల్ ఉమ్మడి జిల్లా బిజేపి అభ్యర్థులు వీరే..

వరంగల్ పశ్చిమ- రావు పద్మ, వరంగల్ తూర్పు- ఎర్రబెల్లి ప్రదీప్ రావు. స్టేషన్ ఘనపూర్ (ఎస్సి)- డా, గుండె విజయరామారావు, జనగాం- అరుట్ల దశమంత రెడ్డి, పాలకుర్తి-లేగా రామ్మోహన్ రెడ్డి, డోర్నకల్ (ఎస్టీ) -భూక్య సంగీత, మహబూబాబాద్-జాతోట్ హుస్సేన్ నాయక్, వర్ధన్నపేట (ఎస్సీ)- కొండేటి శ్రీధర్‌లు ఉన్నారు.

తెలంగాణ అభివృద్ధి ఫలాలే నాకు ఆశీర్వాదం: చీఫ్ విప్ దాస్యం

నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ అభివృద్ధి పలాలే నాకు ఆశీర్వాదమని రాబోయే ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలు నన్ను నిండు మనసుతో ఆశీర్వదించాలని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఆదివారం దాస్యం వినయ్‌భాస్కర్ తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని వేయి స్తంభాల గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం టిఫిన్ బండి దగ్గర టిఫిన్ వేసి, టిఫిన్ తిని కరపత్రాలు ఇచ్చుకుంటూ వివిధ కాలనీల్లో, ఇంటింటికి తిరుగుతూ, బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్నటువంటి అభివృద్ధి పథకాలను వివరిస్తూ, విస్తృపచారం నిర్వహించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఉద్దేశించి వినయ్ భాస్కర్ మాట్లాడుతూ చారిత్రాత్మక నగరానికి వచ్చినటువంటి కాంగ్రెస్ నాయకులు మరొకసారి బిఆర్ఎస్ పార్టీ పైన కెసిఆర్ పైన అనేక అబండాలు వేస్తూ, మరొకసారి బిజెపి, బీఆర్ఎస్ ఒక్కటేనని పసలేని ప్రకటనలు అవాస్తవాలు పొంతనలేని ప్రకటనలు చేస్తున్నారన్నారు. ఎన్నికల షెడ్యూల్ డిక్లేర్ అయినప్పటి నుంచి అభ్యర్థులే ప్రకటించలేని నిస్సాయ



స్థితిలో కాంగ్రెస్, బిజెపి ఉందని అన్నారు.కాంగ్రెస్ పెట్టినటువంటి ఏ ఒక్క సభ కూడా సక్సెస్ కాలేదన్నారు. ప్రజల్లో ఆదరణ పలుకుబడి లేని నాయకులు వారంటీ లేని ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజల్లో ముందుకు వస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి జిల్లా నుంచి ఒక్కొక్క ముఖ్యమంత్రి అభ్యర్థిగా పోటీ పడుతున్నారని ఎన్నికలు వచ్చినప్పుడే వారికి ఇవన్నీ గుర్తుకొస్తాయని హేళన చేశారు. నిరంతరం ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతూ, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అవలంబిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు తీసుకు వస్తున్నారని అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రం ముందుకు దూసుకెళ్తుందన్నారు. అబద్దాల హామీ తోని ప్రతి ఎన్నికల్లో రైతులకు రుణమాఫీ అని అన్నా కూడా తెలంగాణ ప్రజలు నమ్మలేదని, ఎటువంటి హామీలు ఇచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. మీరు పాలించే రాష్ట్రాలలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసిఆర్ కిట్టు, రైతుబంధు రైతు బీమా, నిరంతర విద్యుత్తు, ఇలాంటి అద్భుతమైనటువంటి పథకాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఎన్ని అబద్ధాలు చెప్పినా ఎన్ని ప్రచారాలు చేసినా కాంగ్రెస్‌కు మాత్రం ఇప్పుడున్న సీట్లు కూడా నిలబెట్టుకోలేనటువంటి స్థితిలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పులి రజనీకాంత్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ వేడుకలు



















నవతెలంగాణ-హన్మకొండ

ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పూలను పూజించే పండుగ బతుకమ్మ పండుగ ఆదివారం హనుమకొండ నగరంలో సద్దుల బతుకమ్మ పండుగ ఘనంగా జరిగింది. నగరంలోని ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పిల్లాపాపలతో గౌరమ్మను పూజించారు. సద్దుల బతుకమ్మ పండుగ నగరంలోని పద్మక్షమ్మ దేవాలయం, వేయి స్తంభాల గుడి, ఉర్సు గుట్ట తదితర ప్రాంతాలలో ఘనంగా జరిగింది.

● పద్మాక్షమ్మ గుట్ట వద్ద ఏర్పాట్లు చేయడంలో విఫలమైన యంత్రాంగం...

సద్దుల బతుకమ్మ నగరంలో ప్రధానంగా పద్మాక్షమ్మ గుట్ట వద్ద జరుగుతుంది వేలాదిమంది మహిళలు తమ పిల్లాపాపలతో వచ్చి ఇక్కడ బతుకమ్మ ఆడుతారు. కానీ ఈసారి బతుకమ్మ పండుగ ఏర్పాట్లు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ప్రధానంగా న్యూ శాయంపేట నుండి పద్మాక్షమ్మ గుట్టకు వచ్చే ప్రధాన రహదారి వెంబడి వీధిలైట్లు అమర్చలేదు. ప్రధాన రోడ్డు కూడా మూడు సంవత్సరాలుగా నత్త నడకన పనులు నడుస్తున్నాయి. తెలంగాణ ఆవిర్భవించిన తరువాత బతుకమ్మ ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహిస్తున్న ఈసారి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజా ప్రతినిధులు కూడా ఏర్పాట్లపై శ్రద్ధ చూపకపోవడంతో మహిళలు చాలా ఇబ్బందులు పడ్డారు.

● కోట చెరువులో..

హన్మకొండ:

గ్రేటర్ వరంగల్ పరిధిలోని న్యూ శాయంపేట కోట చెరువు వద్ద ఘనంగా బతుకమ్మ పండుగ జరిగింది. స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటపాటలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. సకాలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన గ్రేటర్ మున్సిపల్ సిబ్బందికి స్థానిక కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

పరకాల:

సద్దుల బతుకమ్మను వినూత్న రూపంలో ఆడి పాడి సాగనంపే విధంగా బతుకమ్మను తీసుకెళుతున్న దశ్యం ఆదివారం సద్దుల బతుకమ్మతో బయలుదేరిన దశ్యం .వివరాలు పట్టణానికి చెందిన ఎల్లంకి శోభారాణి మన ఓటును వజ్రాయుధంతో ఉపయోగించుకోవాలని అమ్మవారి ఆశీస్సులతో అమ్మవారి విగ్రహరూపంలో బతుకమ్మను వినూత్నంగా తయారు చేసి ప్రజలు చైతన్యవంతం అయ్యేలా అమ్మవారిని బతుకమ్మ రూపంలో అలంకరించి సద్దుల బతుకమ్మ ఆడే స్థలానికి తీసుకువెళ్లడంతో పలువురిని ఆలోచింప విధంగా ఉందని ప్రత్యేకంగా తిలకిస్తున్నారు.

నడికూడ:

నడికూడ మండలంలోని కౌకొండ, సర్వాపూర్, నర్సక్కపల్లి, రామకష్టాపూర్, చర్లపల్లి, పులిగిల్ల, చౌటుపర్తి, వరికోల్, రాయపర్తి, ముస్త్యాలపల్లి, నార్లపూర్, ధర్మారం, కంటాత్మకూర్ మొదలగు గ్రామాలలో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చుకొని నెత్తిపై ఎత్తుకొని బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో వెళ్లి రావమ్మ అంటూ బతుకమ్మ పాటలు పాడుకుంటూ గ్రామం నుండి ఊరిలో బతుకమ్మ మైదానంలో పాటలు పడుతూ కోలాటాలతో ఘనంగా పండుగ నిర్వహించుకున్నారు. గ్రామ సర్పంచులు బతుకమ్మ ఆడే ప్రాంతాలను విద్యుత్ దీపాలంకరణలతో డిజె సౌండ్ లతో అలంకరించి మహిళలకు సౌకర్యవంతంగా ఏర్పాటు చేశారు. తెలంగాణ వచ్చిన నుండి బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని మహిళా మణులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ వేడుకలలో ఎంపీపీ, జెడ్పిటిసి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, పలు పార్టీల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

శాయంపేట:

శాయంపేటలో మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో ఆదివారం ఎంగిలిపూల సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో ఆయా గ్రామాలలోని చెరువు ప్రదేశాలలో బతుకమ్మ ఆటలు ఆడారు. డిజె సౌండ్స్ నడుమ కోలాటాలు ఆడారు. వాయినాలు ఒకరికొకరి ఇచ్చిపుచ్చుకున్నారు. ఆయా గ్రామాల సర్పంచులు బతుకమ్మ ఆటలు ఆడుకునే ప్రదేశంలో హైమస్ లైట్లు ఏర్పాటు చేశారు. చెరువుల వద్దకు చిన్నపిల్లలు రాకుండా భద్రతా చర్యలు చేపట్టారు. సీఐ మల్లేష్, ఎస్సై దేవేందర్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రతా చర్యలు చేపట్టారు.

నర్సంపేటలో:

వరంగల్ జిల్లా నర్సంపేటలో ఆదివారం ఊరూరా సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మహిళలు ఆటపాటలతో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.



ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత: సిపి అంబర్ కిషోర్ ఝా

నవతెలంగాణ- శాయంపేట

నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. మండలంలోని పెద్దకొడపాక గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు అనుదీప్ శర్మ ఆహ్వానం మేరకు పురాతన శివాలయాన్ని వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా కుటుంబ సమేతంగా శుక్రవారం రాత్రి ఆలయాన్ని సందర్శించారు. ముందుగా ఆలయ అర్చకుడు అనుదీప్ శర్మ పూర్ణకుంభతో సిపి కి స్వాగతం పలికారు. రాజరాజేశ్వర స్వామికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం చేసారు. దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన చండీ హెూమంలో పాల్గొన్నారు . ప్రత్యేక పూజలు చేశారు. పురాతన ఆలయ కట్టడాలను పరిశీలించారు. అనంతరం వేదఆశీర్వచనం, మహా ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ కాకతీయుల కాలంలో నిర్మించిన పురాతన దేవాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏసిపి కిషోర్ కుమార్, ఎస్సై దేవేందర్, సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి , తెలంగాణ జాగతి రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్, నాయకులు ఇమ్మడిశెట్టి రవీందర్, కోత్వాలు కిరణ్, సవ్వసి రమేష్, వావిలాల రాజేందర్, మోహన్, సాయి ,జయపాల్ రెడ్డి, భాను, అమ్మ రవి, కోగిల రవీందర్ పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాలువలో జారిపడి యువకుడు దుర్మరణం

● ఆరెపల్లెలో విషాద ఛాయలు

నవతెలంగాణ-శాయంపేట



ఎస్సారెస్పీ కాలువలో స్నానానికి వెళ్లిన యువకుడు వడాల నరేందర్ (22) ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో పడి దుర్మరణం చెందిన సంఘటన శనివారం హుజురాబాద్ పట్టణంలోని చిన్న పాపయ్యపల్లి వద్ద చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన వడాల మల్లారెడ్డి - లక్ష్మీ దంపతులకు ఒక కుమారుడు, కుమార్తె కలరు. నరేందర్ సీడ్స్ కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తున్నాడు. అతని తాతకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో హుజురాబాద్ ప్రాంతంలోని చిన్న పాపయ్య పల్లె గ్రామానికి వెళ్లాడు. అక్కడే ఉన్న స్నేహితులతో కలిసి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని దుర్గాభవాని మాల ధారణ వేసుకున్నాడు. రోజు మాదిరిగానే శనివారం తోటి మిత్రులతో కలిసి ఎస్సారెస్పీ కాల్వ వద్దకు స్నానానికి వెళ్ళాడు. స్నానం చేసి తిరిగి మెట్లు ఎక్కుతున్న క్రమంలో కాలుజారి నీటిలో పడిపోయాడు. అతనికి ఈత రాకపోవడంతో కేకలు వేయగా తోటి మిత్రులు గమనించి అతని రక్షించే ప్రయత్నం చేసినప్పటికీ నీటి ఉధృతి ఎక్కువగా ఉండడంతో అప్పటికే దుర్మరణం చెందాడు. నరేందర్ మరణంతో ఆరెపల్లి గ్రామంలో పండగపూట విషాదఛాయలు అలుముకున్నాయి.

సీతంపేట హెల్పింగ్ సొసైటీ సేవలు ఆదర్శనీయం

నవతెలంగాణ-హసన్‌పర్తి

సీతంపేట హెల్పింగ్ సొసైటీ సభ్యులు నిరుపేదలకు అందిస్తున్న సేవలు ఆదర్శనీయం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్ అన్నారు. మండలంలోని సీతంపేటలో అత్యంత పేదరికంలో ఉన్న 15 నిరుపేద కుటుంబాలకు సీతంపేట హెల్పింగ్ సొసైటీ కమిటీ సభ్యులు స్వంత ఖర్చులతో నిత్యావసర వస్తువులు అందజేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు నిర్వహించిన సేవా కార్యక్రమాలనుద్దేశించి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్ మాట్లాడారు. దసర ఉత్సవాలను పురస్కరించుకొని అన్ని వర్గాల ప్రజలు పండుగలను నిరుపేదలు సంతోషంగా జరుపుకోవాలన్న ఉద్దేశ్యంతో సీతంపేట హెల్పింగ్ సొసైటీ సభ్యులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలను దాతలు ఆదర్శంగా తీసుకొని ఇంకెంతో మంది నిరుపేదలకు తమ శక్తిమేరకు సహకరించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతంపేట హెల్పింగ్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



4
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
సోమవారం | అక్టోబర్ 23, 2023 | www.navatelangana.com

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- పాలకుర్తి ఎక్సైజ్ సీఐ బి.సంతోష్ రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున చట్ట విరుద్ధంగా ఎవరైనా మద్యం, నాటు సారా అక్రమంగా తరలించిన, నిల్వ చేసినను వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పాలకుర్తి ఎక్సైజ్ సిఐ బి.సంతోష్ రెడ్డి తెలిపారు. పాలకుర్తిలో వారు ఆదివారం 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నిబంధన ఎన్నికలు ముగిసే వరకు అమలులో ఉంటుందని వారు పేర్కొన్నారు. చట్టాన్ని గౌరవించి ప్రజలు తమకు సహకరించాలని తెలియజేశారు. ప్రత్యేకంగా నాటుసారా తయారు చేయడం, అమ్మడం వంటి చర్యలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక టీం ద్వారా దాడులు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

మంత్రి ఎర్రబెల్లి గెలుపు కోసం ప్రత్యేక పూజలు

- ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్ రావు



నవతెలంగాణ-కొడకండ్ల

పాలకుర్తి నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని యోగి లింగేశ్వర స్వామి ఆలయంలో ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ గెలుస్తుందని, ఎర్రబెల్లి దయాకర్ రావు అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రజల ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మధుసూదన్, ఉపసర్పంచ్ రమేష్, దేవస్థాన డైరెక్టర్ కుమారస్వామి, నాయకులు జక్కుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా దుర్గామాత చండీ హోమం

నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రంలోని శాంతినగర్‌లో క్రాంతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం 8వ రోజు దుర్గామాత మండపంలో వేద పండితులు గంగు దీపక్ శర్మ, గంగు రఘు శర్మ, ఆధ్వర్యంలో అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన చండీయాగం, కుంకుమార్చన అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, క్రాంతి యూత్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



దుర్గాదేవికి జెడ్పీటీసీ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం కేంద్రంలోని గ్రామస్తులు ఏర్పాటు చేసిన దుర్గామాత ఉత్సవాలలో భాగంగా ఆదివారం జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపి అమ్మ వారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దుర్గామాతను వేడుకున్నారు. బీఆర్ఎస్ మూడవసారి అధికారం చేపట్టాలని అమ్మవారిని మొక్కుకున్నారు. వారితోపాటుగా పాక్స్ చైర్మన్ మల్గం శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షులు కేమిడి యాదగిరి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేష్, ఎదునూరి వీరన్న, గ్రామ ఉప సర్పంచ్ కవిత వెంకటేష్, వెంకటేష్, బోయిని రాజు, మోతె వీరాస్వామి, గట్టగల్ల శ్రీహరి, నల్ల రాహుల్, యాకన్న, కృష్ణ, శ్రీనివాస్, యువజన నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలం నేలపోగుల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపిటిసి గుగ్గిల్ల నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గైని ప్రవీణ్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సంస్కృతిక సేన జనగామ జిల్లా అధ్యక్షులు బోయిని శ్రీనివాస్, ఓబీసీ సెల్ సభ్యులు బెజ్జం ఆంజనేయులు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో తూర్పాటి సాయిలు, తూర్పాటి కృష్ణ, ఎర్ర ఉప్పలయ్య, నూనె బచ్చయ్య, రాఘవులు, కే ఉప్పలయ్య, టి.బిక్షపతి, నూనె మష్యయ్య, నూనె సోమయ్య, సిద్ధిని మహేష్, మానుపాటి ఉపేందర్, చేరిపాటి చంద్రయ్య, సంపత్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ సభ్యుల జోగురాజు, కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షులు జోగు ఆంజనేయులు, గ్రామ కార్యదర్శి గోలనకొండ నాగరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైల రాజు, ఉపాధ్యక్షులు పన్నీరు అరుణ్, గౌరవాధ్యక్షులు ఆకుల సాయి ప్రసాద్, జనగాం నరసింహ, గుగ్గిళ్ళ ప్రభాకర్, సీనియర్ నాయకులు గుగిల్ల కొమరయ్య, మైల సాయిలు, కాశీ అంజయ్య, సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అభ్యర్థి ఇందిరను కలిసిన నేతలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిరని మర్యాద పూర్వకంగా శనివారం రాత్రి పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ డిపార్ట్మెంట్ అధ్యక్షుడు బర్ల కుమార్, జిల్లా అధ్యక్షుడు లొక్కుంట్ల ప్రవీణ్, మండల కో-ఆర్డినేటర్ బూడిద సదానందం, కుందారం ఎంపీటీసీ మందపురం రజిత ఉపేందర్ పాల్గొన్నారు.

సోమనర్సయ్య మృత దేహానికి నివాళులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వడిచర్ల గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దూసరి వెంకన్న గౌడ్ తండ్రి దూసరి సోమనర్సయ్య మృతి చెందగా ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బసవగాని శ్రీనివాస్, దిశా కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి, గ్రామ సర్పంచ్ కడారి కృష్ణ, గ్రామ ఎంపిటిసి గండి మంగమ్మ యాదగిరి, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌ను ఓడించేందుకు కార్మిక వర్గం సిద్ధం కావాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్

తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగ, అసంఘటిత రంగ కార్మికుల ప్రస్తావనే లేకపోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్‌ను ఓడించేందుకు కార్మిక వర్గం సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పిలుపు నిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో సీపీఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలు విశ్వసించరని, ఎన్నికల లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయని బీఆర్ఎస్‌కు ఓటమి భయంతోనే మోస పూరిత హామీలు ఇస్తున్నట్లు కనబడుతుందన్నారు. గత ఎన్నికల్లో దళితులకు మూడు ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, డబల్ బెడ్ రూమ్ స్కీం, కాంట్రాక్టు



అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పర్మినెంట్ ఇలాంటి వాగ్దానాలన్నీ అటకెక్కాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం ఉద్యమిస్తుందన్నారు. సమ్మె చేసిన గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను, డిమాండ్లను పరిష్కరించలేదని మండిపడ్డారు. మున్సిపల్ కార్మికులు, ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం కార్మికులు, కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ అన్ని రంగాల ఉద్యోగ కార్మికులు లక్షలాదిమంది వేతనాలు పెంపు ఉద్యోగ భద్రత పర్మినెంట్ సమాన పనికి సమాన వేతనం కావాలని పోరాడుతున్నారని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులకు హమాలీ, బిల్డింగ్ కార్మికులు, ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించి అనేక డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కార్మిక వర్గం బీఆర్ఎస్, బీజేపీని ఓడించేందుకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కార్మిక వర్గం గురించి ప్రస్తావన చేయని పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల భారత లక్ష్మి, కాట కవిత, ఆకోజు లక్ష్మణ చారి, ఆకోజు రజిత, శోభ, రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలి







- పాలకుర్తికి చేరిన

సాయుధ బలగాలు, ఈవీఎంలు

నవతెలంగాణ-పాలకుర్తి

నవంబర్ 30న జరిగే రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రానికి బీఎస్ఎఫ్ సాయుధ బలగాలు చేరాలని సిఐ దేవనపల్లి విశ్వేశ్వర్ తెలిపారు. ఆదివారం ఎస్సై తాళ్ల శ్రీకాంత్‌తో కలిసి సిఐ విశ్వేశ్వర్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సాయుధ బలగాలు దోహదపడతాయని తెలిపారు. నామినేషన్, నాటి నుండి ఎన్నికల వరకు జరిగే సభలు, సమావేశాలు ప్రచారాలు, వాహన తనిఖీలకు స్థానిక పోలీసులకు సాయుధ బలగాలు సహకరిస్తాయని తెలిపారు. ప్రజలు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడరాదని సూచించారు. ఎన్నికలు సజావుగా జరిగే విధంగా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఈవీఎంలు ఆదివారం తెల్లవారుజామున కార్గో బస్సులలో పోలీసు భద్రతతో పాలకుర్తికి చేరాయి. పాలకుర్తి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ పర్యవేక్షణలో ఈవీఎంలను మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో భద్రపరిచారు. 411 వివి ప్యాడ్‌లతో పాటు సియు-367, బియు-367 ఈవీఎంలు పాలకుర్తికి చేరాయని ఆర్వో రోహిత్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఓ, పాలకుర్తి తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, ఆర్ఐ రాకేష్, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారిలతో పాటు పంచాయతీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు...

స్టేషన్‌ఘన్‌పూర్ : డివిజన్ కేంద్రంలో ఆదివారం రైల్వే స్టేషన్ నుంచి బస్టాండ్ వరకు పోలీసులు కవాతు ఏసీపీ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో భాగంగా ప్రతీ ఒక్కరూ నిర్భయంగా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. పోలీసులు పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలతో కవాతులో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సీఐ సట్ల రాజు, శ్రీనివాస్ రెడ్డి, ఎస్సైలు నాగరాజు, వినయ్ కుమార్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సభను విజయవంతం చేయండి

- బీఆర్ఎస్ యూత్ డివిజన్ అధ్యక్షుడు యాకాంతం గౌడ్

నవతెలంగాణ-నెల్లికుదురు

ఈ నెల 27న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ నిర్వహించబోయే బహిరంగ సభకు వేలాదిమంది ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మహబూబాబాద్ డివిజన్ యూత్ అధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో యూత్ నాయకులతో కలిసి ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సహకారంతో మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ కోట్లాది రూపాయలు నిధులను తీసుకువచ్చి మారుమూల ప్రాంతాలను కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. గత పాలకులు ఈ ప్రాంత ప్రజలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు తప్ప అభివృద్ధి పట్టించుకోలేదన్నారు. మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రిగా చేసుకున్నట్లయితే ఈ ప్రాంతం అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల కార్యదర్శి సరికొండ మధుకర్ రెడ్డి, మీడియా మండల ఇన్చార్జి ఎడ్ల మహేష్, సోషల్ మీడియా మండల ఇన్చార్జ్ మట్ట సురేష్ రెడ్డి, గుదే వీరన్న, హెచ్ అశ్విన్, ఎస్.కే. అర్జున్, కారం ప్రశాంత్, కొత్తపల్లి పోరండ్ల గణేష్, కొత్తపెల్లి సుమన్, వంగాల ఈశ్వర్, మండల శ్రీకాంత్, మధుకర్, రవికుమార్, సాయి, ప్రవీణ్ పాల్గొన్నారు.



ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు



పాలకుర్తి : బతుకమ్మ ఉత్సవాల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండలంలోని చెన్నూరు, పాలకుర్తి, దర్దేపల్లి గ్రామాల్లో పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మను ఆడారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాలకుర్తిలో మహిళలతో కలిసి బతుకమ్మను ఆడారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కొడకండ్ల : మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళలు సద్దుల బతుకమ్మ అత్యంత వైభవంగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు చెరువు గట్టుల వద్ద మహిళల సౌకర్యార్థం కోసం డీజేలు లైటింగ్ ఏర్పాటు చేశారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై శ్రావణ్ కుమార్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

నర్మెట్ట : మండల కేంద్రంలోని మచ్చుపహాడ్, వెల్దండ హన్మంతపూర్, బొమ్మకుర్, మల్కపెట్, అమ్మపురం గ్రామాలలో మహిళలు ఎంతో ఘనంగా బతు కమ్మ పండుగను పురస్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అయా గ్రామాల సర్పంచ్‌లు లైటింగ్ ఏర్పాట్లు చేశారు.

బచ్చన్నపేట : పూలను పూలతోటే పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని మండలాభివృద్ధి కార్యాలయంలో పనిచేస్తున్న టైపిస్టు కృష్ణకుమారి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వివిధ క్రీడల్లో జరుగుతున్న బతుకమ్మ వేడుకలను ఆమె పరిశీలించారు. ఆమె వెంట ఫస్ట్ వార్డ్ మెంబర్ గోలి పద్మ, వార్డు సభ్యురాల్లు సందెల అమల, మాడిశెట్టి రాణి, సందెల ప్రమీల, గట్టు అరుణ తదితరులు పాల్గొన్నారు.









కాంగ్రెస్‌ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తే ఊరుకోం

- కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మంద రవి

నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ కార్యకర్తలపై లేనిపోని ఆరోపణలు చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మంద రవి హెచ్చరించారు. మండల కేంద్రంలో ఆయన ఆదివారం కాంగ్రెస్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆలేరు గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు నాకు కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం లేదని కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని మాట్లాడడం సరైంది కాదన్నారు. నేను గత కొన్ని ఏళ్ల నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానని, మా నాన్నది కాంగ్రెస్ నాది కాంగ్రెస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరికుంట్ల మౌనేందర్, ఎంపిటిసి నరేష్, కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సలుగు పూర్ణచందర్, వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు రవి, రాజేందర్, రత్నపురం యాకయ్య, ఆకుల నరసయ్య, నాగన్న, కొమురెల్లి, యాకన్న, నరసయ్య, అరుణ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడిగా యాకయ్య

నవతెలంగాణ-నెల్లికుదురు



నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన రత్నపురం యాకయ్యను కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా నియమించినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదేళ్ల యాదవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రంలో ఆ యనకు నియామక పత్రాన్ని ఆదివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చురుకైన వ్యక్తిగా కొనసాగుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించి పట్టణాధ్యక్షుడిగా మళ్లీ నియమించినట్లు తెలిపారు. ఈసందర్భంగా నూతన పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, రాబోయే ఎన్నికల్లో కార్యకర్తలను ఏకం చేసి మహబూబాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేసేందుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట్ల మౌనేందర్, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు నరేష్, జిల్లా నాయకుడు మల్లేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సలుగు పూర్ణచందర్, గ్రామ ప్రధాన కార్యదర్శి ఆకుల నాగన్న, వార్డు సభ్యుడు రంగ స్వామి రవి, సీనియర్ నాయకుడు గడ్డం అరుణ్ కుమార్, సట్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవకురాలిగా ఆశీర్వదించండి : ఇందిర

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



నియోజకవర్గ ప్రజల మన్ననలతో ప్రజా సేవకురాలిగా వస్తున్నా ఆశీర్వదించండని, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఇందిర అన్నారు. ఆదివారం మండలంలోని తాటికొండలో దేవి నవరాత్రి ఉత్సవాలలో దుర్గమాత దేవాలయంలో ప్రత్యేక పూజలు, సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఇందిర పాల్గొన్నారు. వీరితో పాటుగా రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు సుభాష్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల ఐలయ్య, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, ముత్తిరెడ్డి అమరేందర్ రెడ్డి, జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, కట్టమల్లు, మార్క శ్రీనివాస్, మారపాక ఏలియ,భూమయ్య, బేతి రత్నాకర్‌రెడ్డి, సుమన్ నాయక్, శ్రీనివాస్, వెంకటస్వామి, మారపాక వసంత్, తాటికొండ సంపత్, మారపాక ఏలియ, చొక్కం శ్రీనివాస్, అజమ్, ఎడమ రవి పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలు...



లింగాలఘనపురం : మండల కేంద్రంతో పాటు ఆదివారం అన్ని గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆడపడుచులు బతుకమ్మను పేర్చి గౌరమ్మను చేసి ఎంతో భక్తిశ్రద్ధలతో గంగమ్మ ఒడిలోకి బతుకమ్మ సద్దుల బతుకమ్మ చల్లంగా చూడమంటూ నిమజ్జనం చేశారు. వేడుకల్లో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ ఆశావాహుల్లో అసంతృప్తి జ్వాల

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు దరఖాస్తులు చేసుకున్న ఆశావాహుల్లో అసంతృప్తి జ్వాల నెలకొంది. ఎమ్మెల్యే అభ్యర్థి కోసం దరఖాస్తులు చేసుకోవాలని బీజేపీ అధిష్టానం ఆదేశించడంతో పాలకుర్తి నియోజకవర్గంతో పాటు ఇతర నియోజకవర్గాలకు చెందిన 23 మంది దరఖాస్తులు చేసుకున్నారు. పాలకుర్తి మండలం వావిలాల గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, దేవరుప్పుల మండలం మండలానికి చెందిన లేగ రామ్మోహన్ రెడ్డి, దుబ్బ రాజశేఖర్ గౌడ్, కొడకండ్ల మండలానికి చెందిన మేడపల్లి సోమన్న, తొర్రూర్ మండలానికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య, తొర్రూరు మండల మాజీ ఎంపీపీ పెదగాని కళావతి, రాయపర్తి మండలానికి చెందిన కర్ర శ్రీనివాస్‌రెడ్డితో పాటు వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన పాకనాటి దామోదర్ రెడ్డిలు దరఖాస్తులు చేసుకున్నారు. 23 మంది దరఖాస్తులు చేసుకోగా పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన 8 మంది ఆశావాహులు తమకే టికెట్ దక్కుతుందని అధిష్టానం వద్ద గట్టి ప్రయత్నాలు చేశారు. గత 15 సంవత్సరాలుగా పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఆశావావులకు బీజేపీ అధిష్టానం మొండి చేయి చూపింది. దరఖాస్తులు చేసుకున్న ఆశావాహుల్లో కొంతమంది గ్రామస్థాయిలో టికెట్ వస్తుందని ప్రచారం చేసుకోగా రాయపర్తి మండలానికి చెందిన కర్ర శ్రీనివాస్ రెడ్డి ఏకంగా ప్రజలను చైతన్యం చేసేందుకు రథాన్ని ఏర్పాటు చేసి నియోజకవర్గాన్ని కలియతిరిగారు. పార్టీ పటిష్టత కోసం సంస్థగతంగా నిర్మాణం చేసిన నాయకులను బీజేపీ అధిష్టానం విస్మరించి 2020 సంవత్సరంలో పార్టీలో చేరిన లేగ రామ్మోహన్ రెడ్డికి పార్టీ ప్రాధాన్యత ఇస్తూ టికెట్టు కేటాయించడంతో ఎమ్మెల్యే అభ్యర్థి కోసం దరఖాస్తులు చేసుకున్న ఆశావాహులు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వైపు చూస్తున్నారని ప్రచారం జరుగుతుంది.

టికెట్టు తమకే వస్తుందని గట్టి నమ్మకంతో ఉండి నియోజకవర్గంలో బీజేపీలో చేరిన పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన మాజీ సైనిక వైద్యాధికారి కల్నన్ మాచర్ల బిక్షపతికి అధిష్టానం నుండి చేదు అనుభవం మిగిలింది. అధిష్టానం ఆశీస్సులతో బిక్షపతి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సమావేశాలను ఏర్పాటు చేసి ప్రజలను బీజేపీ వైపుకు మళ్లించేందుకు కృషి చేసినప్పటికీ భంగపాటు తప్ప లేదనే ప్రచారం జరుగుతోంది. ఏళ్ల తరబడి కష్టపడి పార్టీ పటిష్టత కోసం కృషి చేసిన తమకే టికెట్టు దక్కకుండా జూనియర్‌కు టికెట్ కేటాయించడంపై బీజేపీ ఆశావాహులు గుర్రుగా ఉన్నారనే సమాచారం. బీజేపీ ఆశావాహుల్లో జూనియర్‌కు టికెట్ కేటాయించడంతో సీనియర్లు ఏ పార్టీ గూటికి చేరుతారో..? వేచి చూడాలి.

- కర్ర(ర్న)ల్నల్‌కు నిరాశే..?
- జూనియర్‌కు కేటాయించారని సీనియర్ల గుర్రు..?
- బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల వైపు సీనియర్ల చూపు..?



పాలకుర్తి బీజేపీ అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి

పాలకుర్తి నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా దేవరుప్పుల మండలం నిర్మాల గ్రామానికి చెందిన లేక రామ్మోహన్ రెడ్డిని ఆదివారం బిజెపి అధిష్టానం ప్రకటించింది. 15 డిసెంబర్ 1959లో దేవరుప్పుల మండలం నిర్మాల గ్రామంలో అనసూర్యాదేవి నారాయణరెడ్డి దంపతులకు జన్మించిన రామ్మోహన్ రెడ్డి 2020లో బీజేపీలో చేరారు.

మండల కాంగ్రెస్ క్యాంపెనింగ్ సెక్రెటరీగా కిరణ్ గౌడ్

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రానికి చెందిన కూటి కంటి కిరణ్‌ను మండల కాంగ్రెస్ క్యాంపెనింగ్ సెక్రెటరీగా నియమిస్తూ మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు అనుమండ్ల జగన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన జిల్లా మండల నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కొట్టం చరణ్ రెడ్డి, టౌన్ యూత్ అధ్యక్షులు గండు అజయ్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మాంకాళి, సలీం, స్టాలిన్, రామ్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సత్యవతికి బతుకమ్మ కానుక బహుకరించిన ఎర్రబెల్లి

నవతెలంగాణ-మహబూబాబాద్



బతుకమ్మ ఆడబిడ్డల పండుగ అని, ఆడ బిడ్డలకు చీరలను చిరు కానుకగా సమర్పించి గౌరవించడం ఆనవాయితీ అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మహబూబాబాద్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంత్రి సత్యవతి రాథోడ్‌కు సద్దుల బతుకమ్మ సందర్భంగా చీరను బహూకరించారు. మంత్రి సత్యవతి సైతం ఆ కానుకను సంతోషంగా స్వీకరించారు.



కేసీఆర్ సభను విజయవంతం చేయండి

- మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్‌లో ఈనెల 27న నిర్వహించే సీఎం కేసీఆర్ బహిరంగ సభ జయప్రదం చేయాలని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ కోరారు. ఆదివారం మహబూబాబాద్‌లో సీఎం కేసీఆర్ సభాస్థలి, హెలీప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ 27న మహబూబాబాద్‌లో 70 వేల మందితో జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజవంతం చేయాలని అన్నారు. సీఎం కేసీఆర్‌ను ముడోసారి ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు పట్టుదలతో ఉన్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఇంకా అభ్యర్థులు దొరకడం లేదని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అభ్యర్థులను ప్రకటించాలన్నా ఢిల్లీ నాయకులే డిసైడ్ చేయాల్సిన దౌర్భాగ్య స్థితిలో ఉన్నారని, బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు మానుకోట రాళ్లకున్న పౌరుషం కూడా లేదన్నారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు పట్టం కడతారన్నారని, మహబూబాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి శంకర్ నాయక్‌ను మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని అన్నారు. రాహుల్ సభకు ప్రజలు రాలేదు కాబట్టే రోడ్ షోలు పెట్టి కాలం వెళ్లదీస్తున్నారని, రేవంత్ రెడ్డి ఒక బ్రోకర్, ఒక చీటర్, రేవంత్ రెడ్డి అన్ని పార్టీలను ముంచుతూ వస్తున్నాడని తెలిపారు.



సభ జయప్రదం చేయండి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-గూడూరు

ఈనెల 27న మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి ముఖ్యమంత్రి విచ్చేస్తున్న సందర్భంగా జరగబోయే సభను విజయవంతం చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జరగనున్న ఎన్నికల నేపథ్యంలో అందరూ ఐక్యతగా ఉండి నా గెలుపు కృషి చేయాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ప్రతి కార్యకర్త సైనికుల పని చేసి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి సభకు గూడూరు మండలం నుండి భారీ సంఖ్యలో ప్రజలు తరపున బాధ్యతలు తీసుకోవాలని, ప్రతి బూతు నుండి మహిళలు, పురుషులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. టిఆర్ఎస్ పార్టీ కుటుంబం లాంటిదని చిన్నచిన్న మనస్పర్థలు తొలగి అందరూ నాయకులు త్వరలో కలిసేస్తారని ఆశిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. మండలంలోని పిఎసిఎస్ చైర్మన్ లింగారెడ్డి, జెడ్పి కోఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, మాజీ జెడ్పిటిసి నాయిని ధర్మారెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ముక్కా లక్ష్మణరావులు త్వరలో పార్టీ కోసం పని చేస్తారని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీలో విభేదాలు మనస్పర్థలు ఎవరు పెట్టుకోవద్దని సూచించారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, వేం వెంకటకృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, వైస్ ఎంపీపీ ఆర వీరన్న, ముఖ్య నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్, జలగం సంపత్‌రావు లెక్కల యస్పల్ రెడ్డి, బొడ కిషన్, సోము నాయక్, పెసర శివ, సమ్మక్క పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఎన్నికలవేళ బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. గ్రామాలలో తండాలలో ఎప్పటి నుంచో బీఆర్ఎస్ పార్టీలో అసంతృప్తితో ఉన్న నాయకులు పార్టీని వీడుతున్నారు. ఆదివారం ఇనుగుర్తి మండలం లాలు తండా గ్రామంలో బీఆర్ఎస్ అసంతృప్త నేతలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురెళ్ళి సతీష్ స్వయంగా కలిసి పార్టీ కండువాను కప్పి 30 మంది నాయకులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పలువురు మాట్లాడుతూ గత 9 ఏండ్ల కాలం నుండి పార్టీలో క్రియాశీలకంగా పని చేసిన మమ్ములను ఒక ఓటరుగానే చూశారు తప్ప ఇంతవరకు మాకు ఉన్న ప్రధాన సమస్యలు పోడు భూముల పట్టాలు ఇస్తామని వారికి నచ్చిన వారికే ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ అని ప్రజా సేవ చేసిన పార్టీని కాదని ఇన్ని రోజులు దొరల పాలనకు బానిసగా పనులు చేశామని, అందుకే కాంగ్రెస్‌లో చేరామన్నారు. పార్టీలో చేరిన వారు వాంకుడోత్ శ్రీరామ్, వాంకుడోత్ శీను, ఆర్కావత్ శీను, జరుపుల విజయ్, భూక్య అశోక్, ధారావత్ బద్రు, వాంకుడోత్ లచ్చు, బిక్షపతి, దారావత్ నవీన్, ధారావత్ వెంకన్న, లకావత్ శ్రీను ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కురెళ్ళి సతీష్, లాలు తండా గ్రామ పార్టీ అధ్యక్షులు లోకేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జీవన్, ఉపాధ్యక్షులు వీరన్న, ఇనుగుర్తి గ్రామ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు దేవులపల్లి వెంకన్న, మండల అధికార ప్రతినిధి మలిశెట్టి శ్యామ్, కార్యదర్శి భూక్య వెంకన్న, సహాయ కార్యదర్శి జరుకుల సీతారాం, వల్లముల మురళి,గట్టిగుల్ల వెంకన్న, బానోత్ రమేష్, లాకావత్ కోకియా, భూక్య దాస్య, గుగులోత్ హుస్సేన్ పాల్గొన్నారు.

వెంకన్నను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండలం తాళ్ల ఉకల్ మాజీ ఎంపిటిసి గూగులోత్ వెంకన్న ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయాలు కాగా ఆదివారం ఎమ్మెల్యే రెడ్యా నాయక్ రూప్ సింగ్ తండాకు వెళ్ళి వెంకన్నను పరామర్శించారు. వారి ఆరోగ్య క్షేమాలు తెలుసుకున్నారు. వారి వెంట పిఎసిఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, ఎంపీటీసీ కొంపల్లి సత్యనారాయణ రెడ్డి, చింతల గడ్డ తండ సర్పంచ్ గూగులోత్ పాక,బిఆర్ఎస్ నాయకులు బోలగాని శ్రీనివాస్, అయుబ్ పాషా, లచ్చిరాం తదితరులు ఉన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండగ











నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పరకాల శ్రీనివాస్ రెడ్డి నివాసంలో బతుకమ్మ సంబరాల్లో మంత్రి సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు. స్థానిక మహిళలతో కలిసి కవిత బతుకమ్మను పేర్చి మహిళలతో ఆడిపాడారు. ప్రకృతిలో లభించే తీరొక్క పూలను సేకరించి వాటిని అందంగా వలయాకృతిలో పేర్చి పార్వతీదేవికి ప్రతిరూపమైన గౌరమ్మను ప్రతిష్టించి కొలిచే అద్భుతమైన పండుగ ఈ బతుకమ్మ అన్నారు. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిందని, బతుకమ్మ పండుగను సీఎం కేసీఆర్ రాష్ట్ర పండుగగా నిర్ణయించి అధికారికంగా నిర్వహిస్తున్నారు. సీఎం కేసీఅర్ ఆడ బిడ్డలకు పండుగ కానుకగా బతుకమ్మ చీరలు ఇచ్చారు. బంధుమిత్రులతో ఆనందంగా జరుపుకునే పండుగలు సద్దుల బతుకమ్మ, దసరా పండుగలు అని మంత్రి వివరించారు.

కురవి : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా, రాష్ట్ర మహిళలకు ఎంతో విశిష్టమైన బతుకమ్మ, పూల పండగ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజులపాటు ఎంతో వైభవంగా జరిగిన ఈ వేడుకలు ఆదివారం సద్దుల బతుకమ్మ చివరి రోజు కావడంతో గ్రామాల్లోని ప్రజలు మహిళలు యువతులు, అధిక సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలు తెచ్చి పెద్ద బతుకమ్మ చిన్న బతుకమ్మలను పేర్చి గ్రామాల్లోని శివారు చెరువుల వద్దకు చేరుకొని బతుకమ్మ సంబరాలను వైభవోపేతంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో గ్రామ శివారు పెద్ద చెరువు కట్టపై గ్రామ ప్రజలు బతుకమ్మలతో అధిక సంఖ్యలో పాల్గొని ఉయ్యాల పాటలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పసుపు ముద్దలతో గౌరమ్మను తయారుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించి సల్లంగా చూడమ్మ గౌరమ్మ తల్లి అంటూ వేడుకొన్నారు. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. బతుకమ్మ సంబరాలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. గ్రామ సర్పంచ్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు వేడుకల్లో పాల్గొని వివిధ సంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందించారు.

బయ్యారం : తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ యందు, శివాలయం నందు, బస్టాండ్ సెంటర్ పెట్రోల్ బంక్ పక్కన బతుకమ్మ సంబరాలు జరుపుకోవడానికి బతకమ్మ నిర్వహణ కమిటీల ఆధ్వర్యంలో ఆకర్షణీయమైన బహుమతులను ఏర్పాటు చేయడంతో మహిళలు ఎంతో ఉత్సాహంతో బతుకమ్మలను ఆకర్షణీయంగా పేర్చుకొని వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు జరిగాయి. మండలంలోని, గ్రామాల్లోని కూడళ్లలో బతుకమ్మలను ఉంచి మహిళలు ఆడిపాడారు. అనంతరం గ్రామాల్లోని పొలిమేరలలో ఉన్న బతుకమ్మ తెప్పలలో నిమజ్జనం చేశారు. వాయినాలు పంచుకొని సల్లంగా చూడు బతుకమ్మ అంటూ ఇంటికి వెనుదిరిగారు. ఎస్ఐ ఉపేందర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు.

గార్ల : తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ పండుగ బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ సంబరాలు ఆదివారం మండల వ్యాప్తంగా అంబరాన్నంటాయి.మండల పరిధిలోని పినిరెడ్డిగూడెం, గోపాలపురం, మర్రిగూడెం, పోచారం, కోట్యానాయక్ తండ, చిన్న బంజార తండ,పుల్లూరు, రాజు తండ, బిఆర్ఎస్ తండా,బుద్దారం,రాంపురం,మద్దివంచ, ముల్కనూరు, సీతంపేట, పెద్ద కిష్టాపురం, చిన్న కిష్టాపురం, సత్యనారాయణ, బాలాజీ తండా, శేరిపురం పంచాయతీలలోని బతుకమ్మ ఘాట్‌ల వద్ద అయా సర్పంచ్‌ల అధ్వర్యంలో ఆడపడుచులు, మహిళలు ఒక చోట చేరి బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు.గార్ల సమీపంలోని పాకాల ఏటి వద్ద బతుకమ్మ ఘాట్‌లో నిర్వహించిన వేడుకలలో ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా పాల్గొని మహిళలు, ఆడపడుచులు డిజె పాటలతో, బతుకమ్మ పాటలు ఆడుతూ చప్పట్లతో సందడి చేశారు. అనంతరం మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు.

ఆకట్టుకున్న భారీ బతుకమ్మ

మండల కేంద్రానికి చెందిన ఐద్వా మండల నాయకురాలు కందునూరి సుజాత-శ్రీనివాస్ దంపతుల అధ్వర్యంలో ప్రకతిలో లభించిన వివిధ రకాలు పూలతో రూపొందించిన భారీ బతుకమ్మ సద్దుల బతుకమ్మ వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ వేడుకలలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి, సర్పంచ్‌లు,ఎంపిటీసిలు అజ్మీర బన్సీలాల్, ఎస్.జ్యోతి, బి.భారతీ, బి.బుజ్జి, బి.మోతీలాల్, బి.శ్రీను, బి.రాంబాయి,బి.ప్రవళ్లిక, బి.కమిలి, తారాబాయి, కె.బాబురావు, వి.జానకి రాణీ,బి.లావణ్య, జి.కుంతీ,జి.రుక్మిణీ, రాందాస్, ఆర్.శంకర్, సక్రు, ఎంపిటీసిలు శీలం శెట్టి రమేష్,కె.శ్రీనివాస్, యం.వెంకట్ లాల్, జి.నాగమణి, యం.సుగుణా దేవి, డి.రాజకుమారి, బి.మంజుల, ఉపసర్పంచ్‌లు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

ఆనేపురంలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్యా నాయక్

మరిపెడ : ఒక్కేసి పువ్వేసి చందమామా.. ఒక్క జామాలయే చందమా అంటూ తొమ్మిది రోజులపాటు గ్రామ గ్రామాన ఆడిన బతుకమ్మ ఆటలు ఆదివారం సద్దుల బతుకమ్మతో విజయవంతంగా ముగిశాయి. ఆనేపురం గ్రామంలో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్, తండ ధర్మారం గ్రామంలో ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, మరిపెడ మున్సిపాలిటీ పట్టణ కేంద్రం రామాలయంలో జరిగిన వేడుకలకు మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు సింధూర, హాజరు కాగా, బీచ్ రాజు పల్లి గ్రామంలో జరిగిన సద్దుల బతుకమ్మ సంబరాలకు మాజీ జెడ్పిటిసి సభ్యురాలు గుడిపూడి మంజుల నవీన్‌రావుపాల్గొన్నారు. అంతేగాక మండలంలోని 44 గ్రామపంచాయతీల పరిధిలో సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ ఘాట్ల వద్ద ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు భద్రత ఏర్పాట్లు చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది, మున్సిపాలిటీ అధికారులు బతుకమ్మ పండుగ సంబరాలను పర్యవేక్షించారు.

గూడూరు : మండల కేంద్రంలో పాకాల వాగు ఓడ్డున బతుకమ్మ సంబరాల్లో భాగంగా గ్రామపంచాయతీ సర్పంచ్ నునవత్ రమేష్ ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు చేశారు. గూడూరు చంద్రగూడెం, గొల్లగూడెం ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో మహిళలు బతుకమ్మలతో వచ్చే చివరి రోజు సద్దుల బతుకమ్మను బతుకమ్మ ఆటపాటలతో కోలాటాలతో వైభవంగా నిర్వహించారు. అనంతరం బతుకమ్మలను పాకాల వాగులో నిమజ్జనం చేశారు. మండలంలోని వివిధ గ్రామాలలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనగా... ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గూడూరు సీఐ ఫణిదర్, ఎస్ఐ రానా ప్రతాప్ ఆధ్వర్యంలో పోలీస్ భారీ బందోబస్తు నిర్వహించారు. ఆయా గ్రామాలలో సర్పంచులు బతుకమ్మ ఘాట్లు వద్ద భారీ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పెద్దవంగర : తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు వైభవంగా జరుగాయి. గ్రామాల్లోని కూడళ్లలో బతుకమ్మలను ఉంచి మహిళలు ఆడిపాడారు. అనంతరం గ్రామాల్లోని పొలిమేరలలో ఉన్న బతుకమ్మ తెప్పలలో నిమజ్జనం చేశారు. వాయినాలు పంచుకొని సల్లంగా చూడు బతుకమ్మ అంటూ ఇంటికి వెనుదిరిగారు. ఎస్సై రాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు.

చిన్నగూడూరు : మండల వ్యాప్తంగా చిన్నగూడూరు, పగిడిపల్లి, గుండం రాజుపల్లి, జయ్యారం, మన్నెగూడెం, మంగోళీగూడెం, విస్సంపల్లి ఆయా గ్రామాలలో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు, చిన్నారులు బతుకమ్మ డీజే సౌండ్ సిస్టంతో బతుకమ్మ పాటలకు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల పాటలకు కోలాట నృత్యాలతో సందడి చేశారు.

నరసింహులపేట : సద్దుల పండుగ వేడుకల సందర్భంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో లైటింగ్ ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో బంధం చెరువు వద్ద ఏలాంటి ఇబ్బంది కలగకుండా స్థానిక సర్పంచ్ వేముల రజిత ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. స్థానిక ఎస్సై సతీష్ ఏలాంటి అవాంఛనీలు జరగకుండా పోలీస్ బందబస్తు ఏర్పాటు చేశారు.

ఇనుగుర్తి : తెలంగాణ సాంప్రదాయాలు ఆచారాలు చాటి చెప్పే పండుగ బతుకమ్మ. మహిళలంతా పూలను పూజించడం ఓ గొప్ప సాంప్రదాయం సాంప్రదాయంగా తెలంగాణకు మాత్రమే సొంతం భగవంతుడికి పూజించే పూలనే భగవంతుడిగా కొలిచే గొప్ప సంస్కృతి మన మన తెలంగాణ అందుకే బతుకమ్మ మన సొంతం ఆడపడుచులకు ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ అని అంటారు. మండల కేంద్రంతో పాటు చిన్ననాగారం, చిన్న ముప్పారం, కోమటిపల్లి, అయ్యగారిపల్లి, గ్రామాలలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ పండుగ పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన వీధి దీపాలతో గ్రామాలన్నీ శోభాయమానంగ వెలుగొందాయి ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్నిగ్రామాల సర్పంచులు, పాలకవర్గం సభ్యులు పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ సిబ్బంది అన్ని సదుపాయాలను సమకూర్చారు.

నెల్లికుదురు : మండలంలోని వివిధ గ్రామాలలోని మహిళలు బతుకమ్మ పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని సర్పంచ్‌లు డీజేలు, డప్పు చప్పులతో ప్రతి ఇంటి నుండి ఏడ్చిన బతుకమ్మను తీసుకెళ్లి వివిధ విధుల గుండా పాటలు పాడుకుంటూ చెరువు కట్టకై వెళ్లి బతుకమ్మ పాటలు పాడి అనంతరం గౌరమ్మను చెరువులో వదిలేసే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.























కోటగుళ్ల శిల్ప సంపదను భావితరాలకు అందించాలి

- కరీంనగర్ డీఎంహెచ్ఓ లలితాదేవి, భూపాలపల్లి జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ నవీన్‌కుమార్



నవతెలంగాణ-గణపురం

కాకతీయులు నిర్మించిన అద్భుత కట్టడాలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కరీంనగర్ డీఎంహెచ్ఓ లలితాదేవి రాజేశ్వర్‌ప్రసాద్, భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు అన్నారు. దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం వారు కుటుంబ సమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలను సమర్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం గోశాల గోమాతలకు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

క్రీడా పోటీలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి : సర్పంచ్



నవతెలంగాణ - కాటారం

క్రీడా పోటీలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని దామరకుంట సర్పంచ్ బాసాని రఘువీర్ అన్నారు. ఆదివారం కాటారం మండల పరిధిలోని దామరకుంట గ్రామంలో నిర్వహించిన తగ్గ ఫర్ పోటీల విజేతలకు ముఖ్యఅతిథిగా రఘువీర్ హాజరై బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బాసాని రఘువీరు మాట్లాడుతూ దసరా పండుగను పురస్కరించుకొని గ్రామంలో పండుగ వాతావరణంతో పాటు యువకుల స్నేహ భావాన్ని పెంపొందించడానికి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ లచ్చయ్య, కొప్పుల రాజు, ఎనగంటి రాజు, గోన రాజశేఖర్ రెడ్డి, తోడే శ్రీనివాసరెడ్డి, బండం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరమా... స్కామేశ్వరమా...!

- కుంగిన అంతర్ రాష్ట్ర వంతెన'
- సందర్శనకు అనుమతుల నిరాకరణ
- కాంగ్రెస్ పార్టీ నిరసన, ధర్నా...
- విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- బ్యారేజ్ వద్ద 144 సెక్షన్ : తహసీల్దార్
- విచారణ చేపడుతున్న అధికారులు....





నవతెలంగాణ-భూపాలపల్లి/మహాదేవపూర్/మల్హర్‌రావు

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ వద్ద లక్ష్మీబ్యారేజీ నిర్మించిన విషయం విధితమే. కాగా, లక్ష్మీ బ్యారేజ్ అంతర్‌రాష్ట్ర వంతెన శనివారం రాత్రి కుంగిపోయింది. బ్యారేజీ బీ-బ్లాక్‌లో 19,20,21వ పిల్లర్ల మధ్య వంతెన సుమారు 30 మీటర్ల పొడవున ఫీటు వరకు కిందికి కుంగినట్టు తెలిసింది. అయితే నాణ్య తా లోపం వల్లే కుంగిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాగా 2016 మే 2న మేడిగడ్డ బ్యారుజీ నిర్మాణం చేపట్టగా 2019 జూన్ 21న ప్రారంభించారు. నిర్మాణ దశలోనే 20వ పిల్లర్ వద్ద పగుళ్ల వచ్చాయని, దానికి మరమ్మతులు చేసి పనులు పూర్తి చేశారనే ఆరోపణలూ ఉన్నాయి. మేడిగడ్డ బ్యారుజీ నిల్వ సామర్థ్యం 16.17 టీఎంసీలు కాగా శనివారం సాయంత్రం నుంచి ఎనిమిది గేట్లు ఎత్తి నీటిని కిందకు వదులుతున్నారు. ప్రస్తుతం మహాదేవపూర్ పోలీసులు వంతెనపై రాకపోకలు నిలిపివేశారు. గతంలోనూ కాళేశ్వరం ప్రాజెక్టులో పలు ఘటనలు జరిగాయి. 2020 జులై 9న జిల్లాలోని గ్రావిటీ కెనాల్ గోడ సిమెంట్ బిచ్చులు ఊడిపోయాయి. 2022 జులై 14న గోదావరి వరదలకు కాళేశ్వరం సమీపంలోని లక్ష్మీపంప్‌హౌస్ నిటమునగగా 17 మోటార్లలో 7 మోటార్లు దెబ్బతిన్నాయి. ఇలా వరుస ఘటనలతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి నాణ్యత లోపం జరిగిందనే అనేమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మేడిగడ్డ బ్యారేజ్ వద్ద144 సెక్షన్ అమలులో ఉందని తహసీల్దార్ మండల మేజిస్ట్రేట్ లక్ష్మీరాజయ్య తెలిపారు. అధికారుల ఆదేశాలతో మేడిగడ్డ, అంబటిపల్లి మహారాష్ట్ర వైపు నుండి రాకపోకలు నిలిపివేసేందుకు ఆ ప్రాంతంలో144 సెక్షన్ విధించాలని పోలీసులను ఆదేశించారు.

ప్రభుత్వం సమాధానం చెప్పాలి : ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ నాసిరకమైన పనులతో నిర్మాణం చేశారని, దీనికి ప్రభుత్వం,ఇంజినీరింగ్ అధికారులు సమాధానం చెప్పాలని, ఇందుకు తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు డిమాండ్ చేశారు. ఆదివారం బ్యారేజ్ సందర్శనకు వెళ్లగా ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఎమ్మెల్యేరోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అలాగే రైతులు, నాయకులతో కలిసి సందర్శనకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. దీంతో కేవలం ఒక్కరికే అనుమతి ఇచ్చారని మిగతా నాయకులకు అనుమతి ఇవ్వలేదు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స మావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పనుల్లో నాసిరకం ఉండటంతోనే మేడిగడ్డ బ్యారేజ్ వంతెన ఒక్కసారిగా కొంతమేర కుంగిందన్నారు. శనివారం సాయంత్రం సమయంలో భారీ శబ్దంతో బి- బ్లాక్ లోని 18 ,19,20,21 పిల్లర్ల మధ్య ఉన్న వంతెన ఒక అడుగు మేర కుంగిపోయిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం లోపభూయిష్టమని, దీనికి ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యత వహించాలన్నారు. ఇంజినీరింగ్ అధికారులు చేసిన తప్పిదాన్ని ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యత వహిస్తూ ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. రీ డిజైనింగ్ సరికాదని గతంలోనే తాము చెప్పామని అన్నారు. సాంకేతిక లోపం ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



సీబీఐ విచారణ చేపట్టాలి : ఏఐఎఫ్‌బీ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా లక్షా34వేల కోట్లతో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కుంగిపోవడం వెనుక అవకతవకలు జరిగాయనే అనుమానాలు ఉన్నాయని, సీబీఐ విచారణ చెపట్టాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాజి రెడ్డి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ సందర్శనకు వచ్చిన వారిని పోలీసులు అడ్డగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని నిజానిజాలు దాస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. నేడు 15వ పిల్లర్ నుండి 21వ పిల్లర్ వరకు కుంగిపోవడంతో రాబోయే రోజుల్లో ప్రాజెక్టు పూర్తిగా కూలిపోతుందేమోనని భావిస్తున్నట్టు చెప్పారను. ప్రాజెక్టుల సుదర్శనకు బస్సులతో ప్రజలను తీసు కొచ్చిన మీరు నేడు ఒకరిద్దరిని కూడా చూడకుండా ఆపుతున్న పరిస్థితి నెలకొందన్నారు. సీబీఐ విచారణ చేపట్టి నిజానిజాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు లోపాయకారి సంబంధాలు ఉన్నాయని, లేదంటే నేటి వరకు విచారణ చేపట్టేవారని విమర్శించారు.

ప్రజా ధనం దుర్వినియోగం: కాంగ్రెస్



మేడిగడ్డ వద్ద లక్ష కోట్ల ప్రభుత్వ సొమ్ముతో నాసిరకంగా నిర్మాణం చేపట్టిన లక్ష్మీ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోయి ప్రజా సొమ్ము దుర్వినియోగం అయినట్లు ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆరోపించారు. కాళేశ్వరంలో లక్ష్మీ బ్యారేజ్ నాణ్యత లోపంతో 18, 19,20,21 పిల్లర్ల మధ్యలో కిందికి కుంగడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ నాయకులు కేవలం కమిషన్లకు కక్కుర్తి పడ్డారే తప్పా నాణ్యమైన పనులు చేపట్టలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో మంథని నియోజకవర్గ రైతులకు ఒరిగిందేమిలేదన్నారు. 2014 అప్పటి మంథని ఎమ్మెల్యే ఇప్పుడు బిఆర్ఎస్ అభ్యర్థి మాత్రం ఈ ప్రాజెక్టు వల్ల కమిషన్లే కాక అక్రమ ఇసుక దందా చేసి వేల కోట్లు సంపాదించుకుని ఆస్తులు పెంచుకున్నారని ఆరోపించారు. నాణ్యత లేని ప్రాజెక్ట్ కట్టి లక్ష కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను రాబోయే ఎన్నికల్లో ఓడించాలని విజ్ఞప్తి చేశారు. యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, సింగిల్ విండో డైరెక్టర్లు వొన్న తిరుపతి రావు,సంగ్గెం రమేష్, ఇప్ప మొండయ్య, ఉపసర్పంచ్ చెంద్రయ్య, నాయకులు కేశారపు చెంద్రయ్య ప్రభాకర్, రాజా సమ్మయ్య, సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వరం ప్రాజెక్టు ఒక స్కామేశ్వరం : వైఎస్సార్‌టీపీ

లక్ష్మీ బ్యారేజ్, మేడిగడ్డ ప్రాజెక్టులను ఆదివారం వైఎస్ఆర్ టీపీ బృందం సందర్శించింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షులు అప్పం కిషన్ మాట్లాడారు. లక్ష్మీ బ్యారేజ్ అంతర్రాష్ట్ర వంతెన బీ బ్లాక్ లోని 18,19, 20, 21 పిల్లర్స్ వద్ద వంతెన కుంగిపోడంతో ప్రజలు అయోమయనికి గురైయ్యారని అన్నారు. లక్ష్మీ బ్యారేజ్ వద్ద రాకపోకలు నిలిపివేసి కేవలం సైరన్ వేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారని అన్నారు. బ్యారేజ్ వంతెన వద్ద ఇరువైపులా మట్టి కుప్పలు పోసి, నామ మాత్రంగా అధికారులు పనులు చేయిస్తున్నారని అన్నారు. అధికారులు బ్యారేజ్ లోని 85 గేట్లు ఎత్తి ,దిగువకు నీటి విడుదల చేయడం వల్ల లోతట్టు ప్రాంతంలో ఉన్న ప్రజలు అయోమయానికి గురవుతున్నారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో భారీ అవినీతితో కట్టిన ప్రాజెక్టులో కాళేశ్వరం ప్రాజెక్టు ఒకటని ఆరోపించారు. తేలికపాటి వర్షానికి బాహుబలి మోటర్లు పూర్తిగా మునిగిపోయాయని, బ్యాక్ వాటర్ ద్వారా వేలాది ఎకరాల పంట మునిగి నష్టం జరిగిందన్నారు. అయినా రైతులకు పరిహారం కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఈ ప్రాజెక్టుపై కేంద్ర బృందం, కాగ్ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు నాడేంశాంతి కుమార్ జనగాం జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇబ్రహీం, గోవింద్ నాయక్ గంగాధర్ శ్రీనివాస్, సంపత్, ప్రవీణ్ నవీన్ నరేందర్ పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

- భూపాలపల్లి డీఎస్పీ ఏ రాములు



నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసులకు పోలీసు సిబ్బందికి సహాయంగా కేంద్ర సాయుధ పోలీసు బలగాలు వచ్చేశాయి. ఇవి తొలి విడత బలగాలు కాగా త్వరలో మరిన్ని కేంద్ర బలగాలు రానున్నాయి. భూపాలపల్లి సబ్ డివిజన్ పోలీసులతో ఆదివారం పారామిలటరీ బలగాలు భూపాలపల్లి డీఎస్పీ ఏ రాములు అద్వర్యంలో జిల్లా కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా డీఎస్పీ రాములు మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని, ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పాత నేరస్తులను ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా బైండోవర్ చేస్తున్నామని అన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని అన్నారు. ప్రజా స్వామ్యంలో ఓటే ఆయుధమని ప్రతి ఒక్కరూ ఓటువేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సీఐ రామ్ నర్సింహారెడ్డి తోపాటు సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

విజయానికి గుర్తుగా విజయదశమి

భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి జరుపు కుంటారని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో ఆదివారం ఎస్పీ కిరణ్ ఖరే దుర్గా ష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయుధపూజ, వాహన పూజ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణ లో రాజీ లేకుండా వ్యవహరించాలని అన్నారు. రాబోయే ఎన్నికలను ప్రశాం తంగా నిర్వహించాలని అన్నారు. సమాజంలో చెడును పారద్రోలేందుకు పోలీసు విభాగం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం జిల్లా ప్రజలకు, పోలీసులకు, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, డీఎస్పీ ఏ రాములు, భూపాలపల్లి సీఐ రామ్ నర్సింహరెడ్డి, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు నగేష్, కిరణ్, రత్నం, శ్రీకాంత్, ఆర్ఎస్ఐ శివ, పోలిస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీతక్కకు బతుకమ్మ చీర బహుకరించిన ఎల్లారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎమ్మెల్యే సీతక్కకు బతుకమ్మ కానుకగా పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి చీరను బమూకరించారు. ఆదివారం తోటి మిత్రులతో కలిసి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే సీతక్క కలిసి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పుట్టింటి ఆడబిడ్డగా సీతక్క ఆహ్వానిస్తూ చీరను బహుకరించారు. అంతే ఆప్యాయతగా ఇంటి తోబుట్టుగా సీతక్క ఎల్లారెడ్డి బహుకరించిన చీరను స్వీకరించారు. అనంతరం ఎల్లారెడ్డి మిత్రులకు అందరికీ సీతక్క దసర బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం బతుకమ్మ కానుకగా సీతక్కకు పుట్టింటి ఆడబిడ్డగా చీర బహుకరిన్నున్నట్లు ఎల్లారెడ్డి తెలిపారు.



సంబరంగా సద్దుల బతుకమ్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ సంస్కతి సాంప్రదాయాలకు ప్రతిగా నిలిచే సద్దుల బతుకమ్మ సంబరంగా జరిగింది. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంతోపాటు జిల్లా వ్యాప్తంగా 12 మండలాల్లోనీ గ్రామాలలో మహిళలు బతుకమ్మలను పేర్చి రాత్రి కూడలిలా వద్ద ఆటపాటలతో పూజించారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబురాలు అంబరాన్ని అంటాయి. మొదటిరోజు ఎంగిలి పూలతో మొదలు కానున్న బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో ముగిసింది.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





నవతెలంగాణ-గణపురం

మండలంలోని 17 గ్రామపంచాయతీలలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఆదివారం అంగ రంగ వైభవంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల సర్పంచులు మహిళల కోసం ప్రత్యేకంగా డీజేలు ఏర్పాటు చేశారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్ఐ సాంబమూర్తి బందోబస్తు ఏర్పాటు చేశారు. గణపురం మండల కేంద్రంలో అంగడి ప్రాంతం బతుకమ్మ విగ్రహం రేణుక ఎల్లమ్మ గుడి ప్రాంతంలో మహిళలు బతుకమ్మ ఆడారు. అనంతరం ఘనపసముద్రం చెరువులో నిమజ్జనం చేశారు.

చిట్యాల : మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా జరుపుకున్నారు.


మొగుళ్ళపల్లి : మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా జరిపారు. తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ అని మహిళలు అన్నారు. బతుకమ్మ వేడుకల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

గోవిందరావుపేట : సద్దుల బతుకమ్మ వేడుకలను ఆదివారం మహిళలు మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. చల్వాయి పస్రా, గోవిందరావుపేట దుంపల్లి గూడెం ప్రతి గ్రామంలోని మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటం చేస్తూ పోయిరా బతుకమ్మ పోయిరా అంటూ బతుకమ్మలను ఘనంగా నిమజ్జనం చేశారు. ఎన్నికల సమయం కావడంతో పలు రాజకీయ పార్టీల నాయకులు మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. పండగ సందర్భంగా ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా సిఐ శంకర్ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

రేగొండ : మండల వ్యాప్తంగా ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పలు గ్రామాల్లో బతుకమ్మ ఆడే స్థలాలను ఆయా గ్రామ సర్పంచులు విద్యుత్ కాంతులతో ముస్తాబు చేశారు. చెరువుల వద్ద బతుకమ్మ వేసే స్థలాలలో విద్యుత్తు లైట్లుఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో సర్పంచ్ ఏడు నూతల నిశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యుద్దీపాలతో అలంకరణ, డీజే సౌండ్ ఏర్పాటు చేశారు.

మల్హర్‌రావు : తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ పండుగని ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ నిర్వహించారు. ఎంగిలి పూలతో మొదలుకొని తొమ్మిది రోజుల పాటు చివరి రోజున సద్దుల బతుకమ్మ నిమజ్జనంతో ముగిసింది.

మహదేవపూర్ : మహాదేవపూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు నిర్వహించారు. చివరి తొమ్మిదో రోజు ఆయా గ్రామాలలో చెరువులు కుంటల్లో బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఆయా గ్రామాలలో చెరువుల వద్ద విద్యుత్తు కాంతులతో అన్ని ఏర్పాట్లు చేశారు.



కాటారం : సద్దుల బతుకమ్మ వేడుకలను ఆదివారం మండలంలోని వివిధ గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం సమీపంలోని చెరువు కుంటల్లో, వాగుల్లో బతుకమ్మల నిమజ్జనం చేశారు.



లక్నవరంలో పర్యాటకుల సందడి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పర్యాటక కేంద్రమైన లక్నవరంలో ఆదివారం పర్యాటకులు పెద్ద సంఖ్యలో సందడి చేశారు. దసరా పండుగ కావడం సెలవు రోజులు కావడంతో పర్యాటక కేంద్రానికి పర్యాటకులు అధికంగా పోటెత్తారు. హైదరాబాదు నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా పెద్ద సంఖ్యలో పర్యాటకులు పర్యటక కేంద్రంలో ప్రకృతి అందాలను వీక్షించారు. పండగ సెలవులు ముగిసే వరకు పర్యాటకుల తాకిడి ఇలాగే ఉంటుందని పర్యాటక కేంద్రం మేనేజర్ శంకర్ అన్నారు. పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు పర్యాటకశాఖ కృషి చేస్తుందని అన్నారు. లక్నవరం చెరువులో నీరు సమృద్ధిగా ఉన్నంతవరకు పర్యాటకులు వస్తూనే ఉంటారని పర్యాటకులకు మరింత వినోదం కల్పించేందుకు పర్యాటకశాఖ ప్రయత్నిస్తుందన్నారు. వీకెండ్ రోజులలో చక్కటి ఆహ్లాద ప్రదేశంగా లక్నవరం పర్యాటక కేంద్రం ప్రసిద్ధి చెందిందని పర్యాటకులు పేర్కొంటున్నారు.



29న కొమరం భీమ్ వర్ధంతి సభ

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఈనెల 29న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగే కొమరం భీం 83వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని తెలంగాణ ఆదివాసి కలిగిన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం భూపాలపల్లి జిల్లాలోని కారన్ మార్క్స్ కాలనీ శ్రామిక భవన్‌లో కుంజమ్ బుధవరాం అధ్యక్షతన సంఘం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పోలం రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ... ఆదివాసి కవులు కళాకారులు,గాయకులు, యువజనులు, విద్యార్థులు,ఉద్యోగులు, మేధావులు, మహిళలు, ఆదివాసి ప్రజానీకం పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అసోదుల కుమార్, కాపుల విజయ్, కోరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

లక్నవరం రహదారిలో వాహనాల తనిఖీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎన్నికల కోడ్ నేపథ్యంలో మండలంలోని లక్నవరం పర్యాటక కేంద్రం రహదారిలో ఆదివారం ఫ్లైయింగ్ స్క్వాడ్ సిహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాహనాలను విస్తతంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి ఇతర దూర ప్రాంతాల నుండి లక్నవరం పర్యాటక కేంద్రానికి సెలవు దినాల్లో వాహనాలలో పర్యాటకులు వస్తుంటారని, దీనిలో భాగంగా ఎన్నికల కోడ్ నేపథ్యంలో నగదు లావాదేవీలు జరిగే ఆస్కారం ఉన్నందున తాము తనిఖీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వాహనాల యజమానులు తమ తనిఖీలకు పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ అల్లం బాలయ్య, వీడియో గ్రాఫర్ జనగాం రాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం అక్టోబర్ 23, 2023 www.navatelangana.com

వాహనాల తనిఖీకి సహకరించాలి : సీఐ వేణుచందర్



నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడం జరుగుతుందని చిట్యాల సీఐ వేణు చందర్ తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం మండల కేంద్రం శివారులో సీఐ వేణుచందర్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు సమీపంలో వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి పంపిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు ఎలాంటి భయభ్రాంతులకు గురికావొద్దని తెలిపారు. పోలీసుల తనిఖీలకు వాహనదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పండుగలు సజావుగా జరుపుకోవాలి : ఎస్సై సాంబమూర్తి

నవతెలంగాణ-గణపురం

సద్దుల బతుకమ్మ దసరా పండగలను ప్రజలు సజావుగా జరుపుకోవాలని ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపారు ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ మరియు దసరా శుభాకా%శీ%క్షలు తెలిపారు ఈ రెండు పండుగలు మండల ప్రజలు అందరూ సజావుగా జరుపు కోవాలని ఎలాంటి గొడవలు జరుగకుండా చూసుకోవాలని సర్పంచులను సూచించారు. ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నందున బతుకమ్మ దగ్గర ఎలాంటి పార్టీ కి సంబందించిన బానర్లు కట్టకూడదు. ఎలాంటి అల్లర్లు జరిగిన కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవు .ప్రతీ ఒక్కరూ ఎన్నికల నిభందనలకు లోబడి నడుచుకోవాలని తెలిపారు.

అభ్యర్థుల దసరా ఆఫర్ ?



ఇంటింటా మద్యం, మహిళలకు చీరలు పంచే అవకాశం ?
స్థానిక నాయకులకు బాధ్యతలు ?
గుట్టుచప్పుడు కాకుండా ఏర్పాట్లు ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాన రాజకీయ పార్టీలు దసరా ప్యాకేజీలు ఇవ్వడానికి సిద్ధమైనట్లుగా తెలుస్తోంది. ఇంటింటికి మద్యం, మటన్, టపాకాయలతోపాటు, మహిళలకు చీరలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లుగా సమాచారం. ఇందుకు సంబంధించిన బాధ్యతలను ఇప్పటికే స్థానిక నాయకత్వానికి అప్పగించినట్లుగా తెలుస్తోంది. ఓటర్లు సైతం దసరా పండుగకు తమకే ఇస్తారన్న ఆశతో ఉన్నారు. అక్కడక్కడా నాయకులను ప్రశ్నిస్తున్నట్లుగా తెలుస్తోంది.

ప్రధాన రాజకీయ పక్షాలైన బీఆర్ఎస్,కాంగ్రెస్,బిజెపి పార్టీలు ఎన్నిక్లలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. గెలిసి తీరాలన్న పట్టుదలతో సర్వశక్తులొడ్డుతున్నాయి. అందుకోసం ఓటర్లను ఆకర్షించేందుకు రంగంలోకి దిగాయి. కుల, మహిళ,యువజన సంఘాలను మచ్చిక చేసుకునే పనిలో ఉన్నాయి. ఇందుకోసం దసరా పండుగకు సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేస్తున్నాయి. మద్యం, మటన్ పంపిణీకి ఇప్పటికే ప్రణాలిక సిద్ధం చేసుకున్నట్లుగా తెలుస్తోంది. అంతే కాకుండా మహిళలకు చీరలు,యుతకు ప్రత్యేక ప్యాకేజిలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు.ఖర్చు తడిసి మోపడవుతున్న ఓటర్లను ఆకర్షించేందుకు అభ్యర్థులు వెనకాడడం లేదు.

డబ్బులు డిమాండ్..



మంథని నియోజకవర్గంలో దసరా పండుగకు మద్యం, మటన్, ఇతర తాయిలాలు పంపిణీ చేసేందుకు ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థుల అనుచరులు ఏర్పాట్లు చేసుకుంటుండగా పలు చోట్ల ఓటర్లు తమకు డబ్బు, డిజె సౌండ్ బాక్సులు కావాలని డిమాండ్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. మహిళలు కొందరు చీరలకు డబ్బులు ఇవ్వాలని మహిళ సంఘాల నాయకులపై ఒత్తిడి తెస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది.

ఏ పార్టీ ఇచ్చినా కాదనకుండా..

దసరా పండుగకు అభ్యర్థులు ఇచ్చే ప్యాకేజీలను తీసుకోవడానికి ఓటర్లు కూడా సిద్ధంగా ఉన్నారు.పాలనా పార్టీ అని కాకుండా ఏ పార్టీ ఇచ్చినా తీసుకుంటామని బహిరంగంగానే చెబుతున్నారు.



మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం

నవతెలంగాణ -మహాముత్తారం

కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలో రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం చేయవచ్చునని, ఆరు గ్యారెంటీ లపై ప్రచారంలో చేస్తూ, ప్రతి గడపగడపకు వెళ్తూ కాంగ్రెస్ పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో శ్రీధర్ బాబును గెలిపించాలని నాయకులు ప్రచారం చేశారు. ఆదివారం ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రేమ్ నగర్‌లో కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీలపై ఓటర్లకు అవగాహన కల్పించారు. కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని చెప్పారు. మహాలక్ష్మి పథకం ప్రతి మహిళకు ప్రతినెల రూ.2500, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం కింద ప్రతి ఏడాది రూ, 15000, కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు వరి పంటకు రూ,500 బోనస్, ప్రతి ఇంటికి అవసరాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇంటి పథకం కింద ఇంటి స్థలం ఉండి గృహ నిర్మాణానికి ఐదు లక్షలు అందించనున్నామన్నారు. యువ వికాసం పథకం కింద ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్య భరోసా కార్డు, జీవిత పింఛన్ ఆసరా పెన్షన్ 4000 పెంపు కల్పించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశిరాజ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు రాజు నాయక్, ఉప సర్పంచ్ కత్తెర్ల వెంకటస్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు అమర్ సింగ్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోడి తిరుపతి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు.....

పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : ఎస్సై షేక్ మస్తాన్



నవతెలంగాణ-గోవిందరావుపేట

బతుకమ్మను మరియు దసర పండుగను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ షేక్ మస్తాన్ తెలిపారు. ఆదివారం మండలంలోని దసరా పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ మస్తాన్ మీడియా సమావేశంలో మాట్లాడారు. ముందుగా మండల ప్రజలకు ప్రజాప్రతినిధులకు రైతులకు మహిళలకు అధికారులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు అందరికీ దసర శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగను బతుకమ్మను ప్రశాంత వాతావరణంలో కన్నుల పండుగగా సంతోషంగా జరుపుకోవాలని సూచించారు.ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని చెప్పటం జరిగింది. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి ఇతరుల పట్ల, మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోబడుతాయని తెలపటం జరిగింది. పరిస్థితులను గుర్తించి ప్రజలు పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మరోసారి సూచించారు. పండుగను పండుగలా కుటుంబ సభ్యులందరికీ ఆడంబరంగా ఆహ్లాదకరంగా జరుపుకోవాలని శతి మించితే చర్యలు తప్పవని అన్నారు.



బీజేపీ నాయకుల సంబరాలు

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

భూపాలపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా చందుపట్ల కీర్తిరెడ్డిని పార్టీ అధిష్టానం ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చెవ్వ శేషగిరి ఆధ్వర్యంలో ఆదివారం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవుల కోసం పార్టీ మారి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని బిజెపి అభ్యర్థి కీర్తిరెడ్డి ఒకే పార్టీలో ఉంటూ ప్రజా సేవ చేయడానికి ప్రజల ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ సారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రాంచంద్రారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్ రెడ్డి, ఎంపిటీసి దొంగల రాజయ్య, నాయకులు అన్నం శ్రీను, బండారి రవీందర్, ప్రభురెడ్డి, భిక్షపతి, శ్రీనివాస్, క్రిష్ణ, రాజు, రవి,రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



మల్హర్‌రావు : మండలంలో సద్దుల బతుకమ్మ పండుగను ఆదివారం మహిళలు ఘనంగా నిర్వహించారు.



మహాదేవపూర్ : మండలం రాపెల్లికోట గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు.

ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం విజయదశమి పండగ సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ దేవి శరన్నవరాత్రి పూజా వేడు కల్లో భాగంగా భూపాలపల్లి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి దంపతులు దుర్గా దేవికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలి

మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆకాంక్షిం చారు. ఆదివారం షిరిడి సాయిబాబా దేవాలయంలో సాయిబాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.యూవత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని పూజలు చేశారు. అనంతరం శ్రీధర్ బాబును శాలువాలతో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించాలి

ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలీఉల్లాఖాద్రి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

వచ్చే ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ ను చిత్తుగా ఓడించాలని, యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం సమిష్టిగా ఉద్యమించాలని అఖిల భారత యవజన సమాఖ్య (ఏఐవైఎఫ్ఎస్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి పిలుపునిచ్చారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక కొమురయ్య భవన్లో ఏఐవైఎస్ జిల్లా రెండో మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిం చడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తా మని చెప్పి, మాట తప్పారని విమర్శించారు. రాష్ట్రంలో కూడ బీఆర్ఎస్ ప్రభుత్వం యువత ఉపాధి కల్పనపై దష్టి సారించలేదని, వచ్చే ఎన్నిక ల్లో బీజేపీ, బిఆర్ఎస్ ను ఓడించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్లో అక్టోబరు 29, 30 తేదీల్లో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు.

ఈ కమిటీలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఆరబోయిన వెంకటేష్, వేముల శ్రీకాంత్ తోపాటు 21 మందితని కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ జిల్లా మహాసభలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి క్యాతారాజు సతీష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్,ఏఐవైఎఫ్ నాయకులు కూనూరి భగత్,రమేష్ చారి, ప్రేమ్ కుమార్, అరుణ్ కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొమరం భీమ్ జయంతి



నవతెలంగాణ-గోవిందరావుపేట

కుమరం భీం 122 వ జయంతి ఉత్సవాన్ని మండల ఉద్యోగుల సంఘం, తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తుడుం దెబ్బ మండల అధ్యక్షులు వట్టం సురేష్ కుమరం భీం విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వట్టం. సురేష్ మాట్లాడుతూ కొమరం భీం, కొమరం చిన్న సోంబాయి దంపతు లకు 1901 అక్టోబరు 22న ఆదిలాబాద్ జిల్లా లోని ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లిలో జన్మించాడని, కొమరం భీముని ఆదివాసీలు గోండు బొబ్బిలిగా పిలుచుకుంటారని అన్నారు. జల్ జంగిల్ జమీన్ నినాదంతో ఉద్యమించి ప్రత్యేక ఆదివాసి రాజ్యం కోసం స్వపరిపాలన కోసం ఆదివాసి హక్కుల కోసం పోరాడిన ఒక గొప్ప ఆదివాసి నాయకుడని కొనియాడారు. రాష్ట్రంలో ఆదివాసి తెగల కోసం ఉద్యమించడం జరిగిందని, వారి స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఉద్యోగుల సంఘం నాయకులు యాలం. ఆదినారాయణ మాట్లాడుతూ కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో ఆదివాసీలు విద్య, ఉద్యోగ రంగంలో ముందం జలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, చేలే కష్ణ, వెంకన్న, తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి. వాసం. శ్రవణ్, ముద్దబోయిన. రవి, గొంది. కిరణ్ పసర యూత్ అధ్యక్షులు, చింత. వెంకట్ ఆదివాసి విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు, ఈక. నేతాజీ, ఎట్టి. ప్రవీణ్, అర్రేమ్. రాజు, పోలేబోయిన. ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడిగా అనంతరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఐఎన్టియుసి మండల అధ్యక్షునిగా మందాడి అనంతరెడ్డి ని నియమించినట్లు ఐఎన్టీయూసీ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటకష్ణ ఆధ్వర్యంలో మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుని నియామక పత్రాన్ని అనంతరెడ్డికి అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క మరియు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాలమేరకు స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజల ఆకాంక్ష మేరకు సమర్థుడైన మందాడి అనంతరెడ్డి ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుడుగా నియమించడం జరిగిందన్నారు. అనంతరం అనంతరెడ్డి మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. శ్రమను గుర్తించి పదవి అందించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారామ్ నాయక్, జిల్లా నాయకులు జెట్టి సోమయ్య, ఎంపీటీసీ గోపిదాస్ ఏడుకొండలు,మరియు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



మృతుడు ఆకుల రాంబాబు (ఫైల్ ఫోటో)

ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి

నవతెలంగాణ-చిట్యాల

ద్విచక్ర వాహనంపై వెళుతూ ప్రమాదవశాత్తు కింద పడిపోయిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఆదివారం జరిగింది. స్థానిక ఎస్సై జంగిలి రమేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్ర పరిధి రామచంద్రాపురంనకు చెందిన ఆకుల రాంబాబు గత నాలుగు రోజుల క్రితం సురేష్‌తో కలిసి బైక్‌పై పరకాల వైపు వెళ్తున్నారు. ఈక్రమంలో తిరుమలాపూర్ గ్రామ శివారులో స్పీడ్ బ్రేకర్ దాటుతుండగా బైక్ పై వెనుక కూర్చున్న ఆకుల రాంబాబు ప్రమాదవశాత్తు అదుపుతప్పి కింద పడిపోయాడు. తలకు తీవ్ర గాయాలు కాగా వరంగల్ ఎంజీఎం తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు బాధితుడి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శవపంచనామా జరిపి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై జంగిలి రమేష్ తెలిపారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువకుడు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పండుగ పూట ఇలాంటి సంఘటన జరగడంతో గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.